teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 339 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 23 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## గ్రూప్-1 దరఖాస్తుల తప్పుల సవరణకు అవకాశం

మార్చి 23 నుండి 27 వరకు అందుబాటులో ఎడిట్ ఆప్షన్

ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి



.. వివరాలు 2లో



## మోదీకి దక్కిన భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం

### ఈ నా పౌర పురస్కారం

### భారతీయులందరికి అంకితం:మోదీ

మన పొరుగుదేశం భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ ద డ్రక్ గ్యాల్పో ను అందుకున్నారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యాల్ వాంగ్‌చుక్ ప్రధాని మోదీని ఆర్డర్ ఆఫ ద డ్రక్ గ్యాల్పోతో సత్కరించారు. ఈ గౌరవానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.

న్యూ ఢిల్లీ, మార్చి 22 (తీన్మార్ న్యూస్): ఈ సందర్భంగా ప్రధాని మోదీకి విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ అభినందనలు తెలిపారు. కాగా భూటాన్ దేశ అత్యున్నత పౌర గౌరవాన్ని అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేత ప్రధాని మోదీనే కావడం విశేషం. అయితే,ఈ అవార్డును మోదీకి 2021లోనే

మిగతా 2 లో

## ఏసీబికి చిక్కిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



19వేల 200 రూ. లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబి అధికారులు

డాక్యుమెంట్ రైటర్ ల నుంచి 1లక్ష78వేల రూ. స్వాధీనం

మరింత సమాచారంపై విచారణలో అధికారులు

.. వివరాలు 2లో



## సార్వత్రిక ఎన్నికల ఎఫెక్ట్..

# పరీక్షలు రీషెడ్యూల్

### ఇప్పటికే పాలీసెట్ పరీక్ష వాయిదా.. తాజాగా మరో రెండింటికి రీషెడ్యూల్

ఎంసెట్, ఐసెట్ ల తేదీల్లో మార్పులు

ప్రకటన విడుదల చేసిన తెలంగాణ ఉన్నత విద్యామండలి

దేశంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్రంలోని పలు పరీక్షలను రీషెడ్యూల్ చేస్తోంది తెలంగాణ ఉన్నత విద్యామండలి. ఇప్పటికే పాలీసెట్ పరీక్ష వాయిదా పడగా తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.

తెలంగాణ బ్యూరో, మార్చి 22 (తీన్మార్ న్యూస్): ఎంసెట్ (TS EAPCET) పరీక్ష తేదీలను రీషెడ్యూల్ చేస్తూ ప్రకటన విడుదల చేసింది. గత షెడ్యూల్ ప్రకారంతో పోల్చితే మరింత ముందుగానే పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు తెలంగాణ ఐసెట్ (TS ICET) షెడ్యూల్ కూడా మారింది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే 9వ తేదీ నుంచి

మిగతా 2 లో



## కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి

మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్

ప్రతిపక్షాన్ని లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బీజేపీ ప్రణాళికలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

.. వివరాలు 2లో



## కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండించిన ఇండియా కూటమి సభ్యులు

ఈడీ అధికారుల తీరును తప్పుపట్టిన పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ

కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తాము

ఢిల్లీ సీఎం అరెస్ట్ బీజేపీ ఆడుతున్న డ్రామా : మమత బెనర్జీ

.. వివరాలు 2లో

## సుప్రీంకోర్టు మెట్లు ఎక్కిన ఎమ్మెల్సీ కవితకు

# దొరకని ఊరట

కవిత రిట్ పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

చట్టం అందరికీ ఒకటేనన్న సుప్రీం

రాజకీయ నాయకులైనంతమాత్రాన ప్రత్యేక విచారణ ఉండదని స్పష్టం



న్యూ ఢిల్లీ, మార్చి 22 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు తనను అక్రమంగా అరెస్టు చేశారని, నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ కు పాల్పడ్డారని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కిన ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. లిక్కర్ కేసులో అరెస్టయి ఊరట కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు చుక్కెదురైంది. కవిత దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం, ఈ కేసులో ప్రస్తుతం విచారణ చేయలేమని

మిగతా 2 లో



## డ్రగ్స్ హబ్ గా మారుతున్న హైదరాబాద్

విదేశాలకి తరలిస్తూ పట్టుపడ్డ ఓ స్త్రీ

సుమారు 9కోట్ల రూ. మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్న డ్రగ్ అధికారులు

తీన్మార్ బ్యూరో మార్చి 22 (తీన్మార్ న్యూస్) హైదరాబాద్ నగర శివారులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఐడీఏ బొల్లారంలో భారీగా దాదాపు 9 కోట్ల రూపాయల విలువచేసే మాదక ద్రవ్యాలను శుక్రవారం డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం

మిగతా 2 లో



## మరో ఇద్దరు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన భారాస

ఇప్పటి వరకు 13 స్థానాలకు భారాస అభ్యర్థుల పేర్లు ఖరారు



.. వివరాలు 2లో

## ఇండియా కూటమిలో జార్ఖండ్, ఢిల్లీ సీఎంల పని అయిపోయిది

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్తు ఊహించలేం

తెలంగాణ రాజకీయాలపై కూనంనేని సంచలన వ్యాఖ్యలు



.. వివరాలు 2లో

# మోదీకి దక్కిన భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించారు. ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేయడంతోపాటు కరోనా విపత్కర సమయంలో 5 లక్షల వ్యాక్సిన్ లను అందజేయడం వంటి చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డుని మోదీకి భూటాన్ ప్రకటించింది. రెండు రోజుల అధికార పర్యటనకు ప్రధాని మోదీ శుక్రవారం ఉదయం భూటాన్‌కు చేరుకున్నారు. వాస్తవానికి గురువారంమే ఈ పర్యటన ప్రారంభం కావాల్సింది. అనివార్య కారణాలతో ఒకరోజు జాప్యం జరిగింది. శుక్రవారం భూటాన్ లో పర్యటించిన మోదీ ఆ దేశ ప్రధానమంత్రి దాషో షెరింగ్ తోబ్గేతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం, పర్యటకం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై అవగాహన కుదుర్చుకున్నారు. 2014లో భారత ప్రధానిగా అధికారం చేపట్టినప్పటినుంచి భూటాన్ లో మోదీ పర్యటించడం ఇది మూడోసారి. భూటాన్ రాజధాని థింపూలో భారత నిధులతో నిర్మించిన హాస్పిటల్ ను మోదీ ప్రారంభించనున్నారు.

# ఏసీబికి చిక్కిన సబ్ రిజిస్టార్ తస్లీమా

మహబూబాబాద్, మార్చి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లాలో శుక్రవారం లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. ఓ రిజిస్టేషన్ విషయంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా డబ్బులు డిమాండ్ చేసిందని సదరు బాధితులు ఏసీబీకి ఇచ్చిన సమాచారం మేరకు మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ముందస్తు ప్లాన్ ప్రకారం అక్కడికి చేరుకున్న ఏసీబీ అధికారులు తస్లీమా ఓ వ్యక్తి దగ్గర 19వేల 200 రూ. లంచం తీసుకుంటుండగా తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఆ తర్వాత డాక్యుమెంట్ రైటర్ ల నుంచి 1లక్ష78వేల రూ. లను స్వాధీనం చేసుకున్నారు ఏసీబీ అధికారులు. దీనికి సంబంధించిన మరింత సమాచారం గురించి అధికారులు విచారణ చేపట్టారు.

# కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి

హైదరాబాద్, మార్చి 22 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బీజేపీ వ్యవహరిస్తోంది. మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ ఘటనలే నిదర్శనం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని కేసీఆర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.

# కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండించిన ఇండియా కూటమి సభ్యులు

తీన్మార్ న్యూస్ డెస్క్, మార్చి 22 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఇండియా కూటమి సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నేతలు ఈడీ అధికారుల తీరును తప్పుపట్టారు. తాజాగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా స్పందించారు. కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను అడ్డంపెట్టుకుని బీజేపీ ఆడుతున్న డ్రామా అని మమత విరుచుకుపడ్డారు. ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా ఆమె అభివర్ణించారు. ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం చేయిస్తున్న ఈ చర్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులను లక్ష్యంగా చేసుకుని అరెస్టు చేయడం దారుణం అని మమత మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి అని బీజేపీతో సంబంధాలు ఉన్నవారు ఎన్ని అక్రమాలు చేసినా వారికి శిక్ష పడదన్నారు. సీబీఐ, ఈడీ దర్యాప్తులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులైనా కమలం పార్టీతో జత కడితే వారిపై ఏ కేసూ ఉండదని మమత ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను గురువారం సాయంత్రం అరెస్ట్ చేశారు. గత రాత్రంతా ఈడీ కస్టడీలో కేజ్రీవాల్ ఉన్నారు. మరోవైపు కేజ్రీవాల్‌కు మద్దతుగా ఆప్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. వారిని ఎక్కడికక్కడే పోలీసులు నిలువరించారు. మరోవైపు ఆప్ మంత్రులను కూడా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇక కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రతిపక్ష నేతలు సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా తమ వ్యతిరేకతను తెలిపారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఇలా టార్గెట్ చేయడం తప్పు అని రాజ్యాంగ విరుద్ధం. ఈ విధంగా రాజకీయాల స్థాయిని తగ్గించడం ప్రధానమంత్రికి సరికాదు అని ప్రియాంక గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. అలాగే శరద్ పవార్ కూడా తప్పుపట్టారు. ఇక ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

# డ్రగ్స్ హబ్ గా మారుతున్న హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి**

చేసుకున్నారు. ఇంటర్ పోల్ సహకారంతో బొల్లారంలో డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు చేశారు. స్థానికంగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అధికారులు సోదాలు నిర్వహించారు. నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి రూ. 9 కోట్ల విలువైన 90 కిలోల మేపిడ్రిన్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. గత పదేళ్లుగా ఈ డ్రగ్స్‌ను తయారు చేసి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో వాటిని పెట్టి బయటకు తరలిస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోనూ నిషేధిత డ్రగ్స్ అమ్మినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# మరో ఇద్దరు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన భారాస

హైదరాబాద్, మార్చి 22 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికలకు భారాస మరో ఇద్దరు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ లోక్‌సభ స్థానానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే చేవెళ్ల అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వరంగల్ - డాక్టర్ కడియం కావ్య, జహీరాబాద్ - అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్, పెద్దపల్లి - కొప్పుల ఈశ్వర్, ఖమ్మం - నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మల్కాజిగిరి - రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ - ఆత్రం సక్కును ఆ పార్టీ ప్రకటించింది. ఇప్పటి వరకు 13 స్థానాలకు భారాస అభ్యర్థులను ఖరారు చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి.

# సార్వత్రిక ఎన్నికల ఎఫెక్ట్.. పరీక్షలు రీషెడ్యూల్

**మొదటి పేజీ తరువాయి**



ఎంసెట్ పరీక్షలు (TS EAPCET) ప్రారంభం కావాల్సి ఉంది. ఈ పరీక్షలు 12వ తేదీతో పూర్తి అవుతాయి. కానీ తెలంగాణలో మే 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల తేదీకి, పరీక్షల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకుంది. మే 7వ తేదీ నుంచే పరీక్షలను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు తేదీలను రీషెడ్యూల్ చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు జరగనున్నాయి. ఇక మే 9, 10, 11వ తేదీల్లో ఇంజనీరింగ్ మోడ్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. ఫలితంగా గత షెడ్యూల్ తో పోల్చితే ముందుగానే పరీక్షలు పూర్తి కానున్నాయి. రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ఈఏపీ సెట్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 8 నుంచి 12 వరకు విద్యార్థులు దరఖాస్తులను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు వివరాలను సమర్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుము చెల్లించి ఏప్రిల్ 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.500 లేట్ ఫీజుతో ఏప్రిల్ 14 లోపు అప్లై చేసుకోవచ్చు. ఆలస్య రుసుము రూ.2500తో ఏప్రిల్ 19 వరకు, రూ.5 వేల ఆలస్య రు-సుముతో మే 4వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చు. మే 1 నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక గతంలో ఎంసెట్ గా ఉన్న పేరు %ూ జూూాజజు%గా మారిన సంగతి తెలిసిందే.

TS EAPCET 2024 ముఖ్యమైన తేదీలు

ఫిబ్రవరి 21 - నోటిఫికేషన్ విడుదల

ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6 వరకు-ఆన్ లైన్ అప్లికేషన్లు

ఏప్రిల్ 8 నుంచి 12 వరకు- ఎడిట్ ఆప్షన్

మే 1 నుంచి -హాల్ టికెట్లు డౌన్ లోడ్

మే 7, 8 తేదీల్లో అగ్రికల్చరల్, ఫార్మసీ పరీక్షలు.

మే 9, 10, 11 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు

**ఐసెట్ షెడ్యూల్ కూడా మార్పులు**

మరోవైపు తెలంగాణ ఐసెట్ షెడ్యూల్ కూడా మారింది. ముందుగా ఖరారు చేసిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5 తేదీల్లో ఈ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన లోక్ సభ ఎన్నికల ఫలితాలు ఉన్నాయి. అదే రోజు ఎగ్జామ్ నిర్వహణ ఇబ్బందిగా ఉంటుందని భావించిన ఉన్నత విద్యామండలి కొత్త తేదీలను ప్రకటించింది. జూన్ 5, 6 తేదీల్లో ఈ ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు ప్రకటన విడుదల చేసింది. ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం ఐసెట్ పరీక్షను నిర్వహిస్తారు. మార్చి 5న నోటిఫికేషన్ విడుదలైంది. మార్చి 7 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా ఏప్రిల్ 30 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఆలస్య రుసం రూ.250తో మే 17 వరకు అప్లై చేసుకునే అవకాశం ఉంటుంది. రూ.500తో మే 27వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. జూన్ 4, 5 తేదీల్లో ఐసెట్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది కూడా కాకతీయ వర్శిటీ పరీక్షను నిర్వహించనుంది.

# సుప్రీంకోర్టు మెట్లు ఎక్కిన ఎమ్మెల్సీ కవితకు దొరకని ఊరట

**మొదటి పేజీ తరువాయి**

వెల్లడించింది. రాజకీయ నాయకులైనంత మాత్రాన ప్రత్యేక విచారణ ఉండబోదని, తప్పనిసరిగా కేసును ఎదుర్కోవలసిందేనని స్పష్టం చేసింది. జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సుంద్రేష్, జస్టిస్ బేల త్రివేది తో కూడిన ధర్మాసనం ఈ కేసు విషయంలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. కవిత వేసిన రిట్ పిటిషన్ లో లేవనెత్తిన అంశాలను విజయ్ మదన్ లాల్ కేసుతో కలిపి విచారణ చేస్తామని పేర్కొంది. చట్టం అందరికీ ఒకటేనని, రాజకీయ నాయకులైనంత మాత్రాన ప్రత్యేక విచారణ ఇక్కడ జరపలేదని, ట్రయల్ ఎదుర్కోవలసిందేనని పేర్కొంది. ఇదే సమయంలో కవిత వేసిన రిట్ పిటిషన్ కు సంబంధించి ఆరు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ అధికారులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇక ఈ కేసులో బెయిల్ కావాలంటే ట్రయల్ కోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని కవిత తరపు న్యాయవాదికి సుప్రీం ధర్మాసనం సూచించింది. మహిళ అనే దృష్టితో ట్రయల్ కోర్టు కూడా వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. కాగా ఆరో రోజు ఈడి అధికారుల విచారణను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. మ-రోవైపు సీఎం కేజ్రీవాల్ ను కూడా అరెస్టు చేయడంతో కేసు ఊహించని విధంగా కీలక మలుపులు తిరుగుతోంది. ఏది ఏమైనా నేడు సుప్రీం ధర్మాసనంలో కవితకు ఊరట దొరకని క్రమంలో, ఆమె మరోమారు సుప్రీం ఆదేశాలతో ట్రయల్ కోర్టును ఆశ్రయిస్తారా.. ఒకవేళ ఆశ్రయించినా ఆమెకు ఈ కేసు నుంచి ఉపశమనం దొరుకుతుందా.. అన్నది ప్రశ్నార్థకంగానే ఉంది.

# పిరికిపందలే బీఆర్ఎస్ పార్టీ మారుతున్నారు : పల్లా

***అక్రమంగా సంపాదించిన సొమ్మును కాపాడుకునేందుకే పార్టీ మార్పులు***

***పార్టీ మారే వాళ్ళ అక్రమాలను బయటకు తీస్తాం***



తెలంగాణ బ్యూరో, మార్చి 22 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నుంచి పార్టీ మారే వాళ్ళ అక్రమాలను బయటకు తీస్తామని పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే లోక్‌సభ ఎన్నికలపై ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, బీజేపీలోకి వలసలు వస్తున్న నేతలపై కూడా ఆయన స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు అభ్యర్థులు లేక మా వాళ్లను పిలిచి టికెట్లు ఇస్తున్నారని తెలిపారు. కొందరు ఇక్కడ గెలిచి వేరే పార్టీలలోకి వెళుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిరికిపందలే పార్టీ మారుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించుకున్న సొమ్మును సక్రమం చేసుకునేందుకు పార్టీలు మారుతున్నారని తెలిపారు. అలాంటి వారి అక్రమాలను మేమే బయట పెడతామన్నారు. పార్టీ మారే వాళ్ళ అక్రమాలను బయటకు తీస్తామని హెచ్చరించారు. ఇక్కడ గెలిచి వేరే పార్టీ లోకి వెళ్లే వాళ్ళను ప్రజలే రాళ్లతో కొడతారన్నారు. గతంలో రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పార్టీ మారే వాళ్ళను రాళ్లతో కొట్టాలి అన్నారని గుర్తు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌పై కూడా మాట్లాడారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. గత ప్రాజెక్టులను పూర్తి చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాటకాలాడుతుందని ఆరోపించారు. లక్ష ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్టును చేపట్టడంతోపాటు 12 లక్షల ఎకరాలకు నీరందించే ప్రాజెక్టు పనులు ఆలస్యమవుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంతకాలం ఉంటుందో, మీరు ఆ పార్టీలో ఎంతకాలం ఉంటారో ఆ దేవుడికే తెలియాలని హెచ్చరించారు.

# ఇండియా కూటమిలో జార్ఖండ్, ఢిల్లీ సీఎంల పని అయిపోయింది

తెలంగాణ బ్యూరో, మార్చి 22 (తీన్మార్ న్యూస్): లోసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కుతున్నాయి. ఇప్పటికే అధికారాన్ని చేజిక్కించుకుని జోరు మీదున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోని 17 స్థానాల్లో రెండంకెల స్థానాలను కైవసం చేసుకునేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఈ మేరకు ఆర్థిక బలం, బలగం ఉన్న నేతలకు టికెట్లను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే ఫస్ట్ లిస్టులో 4, మూడో లిస్టులో 5 పేర్లను ప్రకటించింది. అయితే, ఖమ్మం లోక్ సభ స్థానంలో పోటీచేసే అభ్యర్థిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం సీటు హాట్ టాపిక్ గా మారింది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ పోటీ పడుతున్నారు. అంతేకాకుండా వీ హనుమంతరావు లాంటి కాంగ్రెస్ సీనియర్ నేతలు కూడా ఖమ్మం టికెట్ ను ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే పొత్తులో భాగంగా ఓ సీటును దక్కించుకున్న సీపీఐ పార్టీ ఖమ్మం సీటుపై మనసుపడింది. పొత్తులో భాగంగా ఖమ్మం లోక్ సభ సీటును తమకు కేటాయించాలంటూ కోరింది. అది కుదరకపోతే వరంగల్ స్థానాన్ని అయినా తమకు కేటాయించాలంటూ డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలో సీపీఐకి ఎంపీ సీటు కేటాయించాలన్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సీటు కాంగ్రెస్ ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సీపీఐకి ఇవ్వాలా లేదా అనేది కాంగ్రెస్ విచక్షణ అంటూ పేర్కొన్నారు. ఒకవేళ ఇవ్వకపోతే ఏం చేయాలనేది ఆలోచిస్తామని కూనంనేని పేర్కొన్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తే ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు మిగలవంటూ సాంబశివరావు వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఇండియా కూటమిలోని ఇద్దరు సీఎంల పని అయి-పోయిందన్నారు. జార్ండ్, ఢిల్లీ సీఎంలని అరెస్ట్ చేశారంటూ పేర్కొన్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రేవంత్ రెడ్డి భవిష్యత్తు కూడా ఊహించలేం అంటూ కూనంనేని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ప్రారంభమైన ఐపీఎల్ 2024

**మ్యాచ్ ల షెడ్యూల్ని విడుదల చేసిన బిసిసిఐ**

న్యూ ఢిల్లీ, మార్చి 22 (తీన్మార్ న్యూస్): క్రికెట్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చేసింది. ఐపీఎల్ 2024 ఘనంగా ప్రారంభమైంది. శుక్రవారం చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నైసూపర్ కింగ్స్ జట్టు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొట్టనుంది. రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ధోనీ, కోహ్లీ కెప్టెన్లుగా కాకుండా సాధారణ ఆటగాళ్లుగా బరిలోకి దిగుతున్నారు. చెన్నై కెప్టెన్సీ నుంచి ధోనీ తప్పుకొని ఆ పగ్గాలను యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించాడు. ఇక బెంగళూరు జట్టుకు ఫాఫ్ డుప్లెసిస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

**ఐపీఎల్ షెడ్యూల్:**

మార్చి 22 : చెన్నై వర్సెస్ బెంగళూరు - చెన్నై
మార్చి 23 : పంజాబ్ వర్సెస్ ఢిల్లీ - మొహాలీ
మార్చి 23: కోల్‌కతా వర్సెస్ హైదరాబాద్ - కోల్‌కతా
మార్చి 24 : రాజస్తాన్ వర్సెస్ లక్నో - జైపూర్
మార్చి 24 : గుజరాత్ వర్సెస్ ముంబై - అహ్మదాబాద్
మార్చి 25 : బెంగళూరు వర్సెస్ పంజాబ్ - బెంగళూరు
మార్చి 26 : చెన్నై వర్సెస్ గుజరాత్ - చెన్నై
మార్చి 27 : హైదరాబాద్ వర్సెస్ ముంబై - హైదరాబాద్
మార్చి 28 : రాజస్తాన్ వర్సెస్ ఢిల్లీ - జైపూర్
మార్చి 29 : బెంగళూరు వర్సెస్ కోల్‌కతా - బెంగళూరు
మార్చి 30 : లక్నో వర్సెస్ పంజాబ్ - లక్నో
మార్చి 31: గుజరాత్ వర్సెస్ హైదరాబాద్ - అహ్మదాబాద్
మార్చి 31 : ఢిల్లీ వర్సెస్ చెన్నై - వైజాగ్
ఏప్రిల్ 01 : ముంబై వర్సెస్ రాజస్తాన్ - ముంబై
ఏప్రిల్ 02 : బెంగళూరు వర్సెస్ లక్నో - బెంగళూరు
ఏప్రిల్ 03 : ఢిల్లీ వర్సెస్ కోల్‌కతా - వైజాగ్
ఏప్రిల్ 04 : గుజరాత్ వర్సెస్ పంజాబ్ - అహ్మదాబాద్
ఏప్రిల్ 05 : హైదరాబాద్ వర్సెస్ చెన్నై - హైదరాబాద్
ఏప్రిల్ 06 : రాజస్తాన్ వర్సెస్ బెంగళూరు - జైపూర్
ఏప్రిల్ 07 : ముంబై వర్సెస్ ఢిల్లీ - ముంబై
ఏప్రిల్ 07 : లక్నో వర్సెస్ గుజరాత్ - లక్నో

ఈ షెడ్యూల్‌లో హైదరాబాద్‌కు రెండు మ్యాచ్‌లు కేటాయించారు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ తొలి రెండు మ్యాచ్‌లను తమ సొంత గ్రౌండ్ (అరుణ్ జైట్లీ స్టేడియం)లో కాకుండా వైజాగ్‌లో ఆడనున్నారు. మార్చి 23 నుంచి ఆ జట్టు ఐపీఎల్ - 17 ట్రోఫీ వేటను మొదలుపెట్టనుంది. తొలి మ్యాచ్‌లో క్యాపిటల్స్ పంజాబ్‌తో మొహాలీ వేదికగా మ్యాచ్ ఆడనుంది. కానీ ఆ జట్టుకు హోంగ్రౌండ్ మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశాఖపట్నమే కావడం గమనార్హం. ఢిల్లీ జట్టు వైజాగ్‌లో చెన్నై, కోల్‌కతాతో మ్యాచ్‌లు ఆడనుంది. పూర్తి స్థాయి షెడ్యూల్ కాదు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ 7 వరకు మాత్రమే ఐపీఎల్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆ తేదీలకు అనుగుణంగా ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తారు.

# గ్రూప్-1 దరఖాస్తుల తప్పుల సవరణకు అవకాశం

హైదరాబాద్, మార్చి 22 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 దరఖాస్తులలో దొర్లిన తప్పుల సవరణకు టీఎస్‌పీఎస్సీ అవకాశం కల్పించింది. శనివారం (నేడు) ఉదయం 10 గంటల నుంచి ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఈ ఎడిట్ ఆప్షన్ కల్పించింది. ఈ విషయాన్ని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ప్రకటించారు. గ్రూప్-1 ఉద్యోగాల కోసం చేసుకున్న దరఖాస్తుల్లో పేరు, పుట్టిన తేదీ, జెండర్, విద్యార్హతలు, ఫొటో, సంతకం వంటి వాటిలో ఏమైనా తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని ఈ నెల 27వ తేదీ వరకు సరి చేసుకోవచ్చని ఈ సందర్భంగా నవీన్ నికోలస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 19వ తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించింది. అయితే చివరి రోజు సర్వర్ మొరాయించడంతో చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారు. ఫలితంగా 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కేవలం 2.7 లక్షల దరఖాస్తులే వచ్చాయి. దీనిపై అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఈ నెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు గడువు పొడిగిస్తూ టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో దరఖాస్తుల గడువు ముగిసేసరికి 4.03 లక్షల దరఖాస్తులు వచ్చాయి. కాగా, గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9వ తేదీన, మె-యిన్స్ పరీక్షను అక్టోబర్ 21వ తేదీన నిర్వహించనున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# దక్షిణాదిపై కేంద్రం వివక్ష!

దేశంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. సాధారణంగా ఎన్నికలంటేనే హైవోల్టేజ్. ఇప్పుడు ఎన్నికలు వేసవి కాలంలో జరుగుతున్నందున మరింత హీట్ రాజుకోనున్నాయి. మరోవైపు కేంద్రంలో తిరిగి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న సర్వేలతో ఎన్‌డిఎ నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా' కూటమిని ఏర్పాటు చేసినా అధికారం వైపుగా తగినన్ని సీట్లు వస్తాయనడంలో అనుమానమేనని ఇప్పటివరకూ విడుదలైన సర్వేలు చెబుతున్నాయి. ప్రధానంగా బిజెపికి దక్షిణాది రాష్ట్రాల్లో తగిన ప్రాతినిధ్యం తక్కువే అని చెప్పాలి. అయితే నిన్నమొన్నటి వరకు బిజెపి కర్నాటక రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఆ తరువాత స్థానంలో తెలంగాణ రాష్ట్రమనే చెప్పాలి. అయితే ఇక్కడి బిజెపికి ఆశించినన్ని స్థానాలు లభించకపోయినా పార్టీ బలం గా పని చేస్తుందని చెప్పొచ్చు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పటికే రెండు దఫాలు పాలన సాగించింది. మూడోసారి హ్యాట్రిక్ సాధించేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది. మొదటి నుండీ ఎన్‌డిఎ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందన్న విమర్శలు వస్తూనే ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం దక్షిణాదిలో బిజెపి పార్టీని బలోపేతం చేసుకోవడానికే చూస్తోందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని పలువురు వాదిస్తున్నారు.పన్ను రాబడిలో తమకు తక్కువ వాటా ఇస్తున్నారని తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల మధ్య ఆర్థిక సమాఖ్య ఏర్పాటు చేయాలని కూడా కర్నాటక డిమాండ్ చేస్తోంది. పన్నుల ద్వారా తమకు రావాల్సిన వాటాలో తక్కువ నిధులు పంపిణీ చేస్తున్నారని గత కొద్ది రోజులుగా కేరళ, కర్నాటక రాష్ట్రాలు కేంద్రంపై ఆరోపణలు గుప్పిస్తున్నాయి. తమిళనాడు ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా ఆరోపణ చేస్తుండగా, తాజాగా ఇతర దక్షిణాది రాష్ట్రాలు కూడా ఆ రాష్ట్రానికి మద్దతుగా నిలిచాయి. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక సమాఖ్య ఏర్పాటుకు కర్నాటక ప్రయత్నిస్తోంది. 2024 ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం మధ్యంతర ఆర్థిక బడ్జెట్ సమర్పించిన తర్వాత, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సోదరుడు, కాంగ్రెస్ ఎంపి డికె సురేశ్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలను ఇలా నిర్లక్ష్యం చేస్తే ప్రత్యేక దేశం డిమాండ్‌ను లేవనెత్తాల్సి వస్తుందని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలు భారీ చర్చకు దారి తీశాయి. అంతేకాదు నిధుల పంపిణీలో కర్నాటకను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఫిబ్రవరి 7న ఢిల్లీలో నిరసన కార్యక్రమం కూడా చేపట్టారు.ఆ మరునాడు కేరళకు చెందిన ఎంఎల్‌ఎలు, ఎంపిలు కూడా తమ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఢిల్లీలో నిరసనకు దిగారు. ఆ కార్యక్రమానికి ప్రతిపక్షాలను కూడా ఆహ్వానించారు. తమిళనాడులోని డిఎంకె కూడా ఈ నిరసనలో పాల్గొంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఇదే రకమైన ప్రకటన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల పంపకానికి సంబంధించి గత కొన్నేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రాల నుంచి సేకరించిన నిధులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్ళిన తర్వాత తిరిగి ఆయా రాష్ట్రాలకు పంపిణీ అవుతాయి. ఈ నిధుల కేటాయింపు వివిధ ప్రమాణాల ఆధారంగా జరుగుతున్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఈ నిధుల కేటాయింపు ఎలా చేయాలో నిర్ణయించడానికి ప్రతి ఐదేళ్లకు ఒక ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేస్తారు. ఈ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు పంచుకుంటాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు (2021- 2026) అమలులో ఉన్నాయి. అయితే 13వ ఆర్థిక సంఘం ఉన్నంత వరకు ఆదాయంలో 32% మాత్రమే రాష్ట్రాలకు పంపిణీ అవుతుంది. అయితే 14వ ఆర్థిక సంఘం ఈ విధానాన్ని కాస్తంత మార్చింది. రాష్ట్రాలకు నిధుల కేటాయింపును 32 నుంచి 42 శాతానికి పెంచింది. ప్రతి రాష్ట్రం ఈ 42 శాతం నిధులను ఎలా పంచుకోవాలో 14వ ఫైనాన్స్ కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ భాగస్వామ్యం ఆరు అంశాలను దృష్టిలో పెట్టుకొని మంజూరు చేస్తారు. అందులో రాష్ట్రాల విస్తీర్ణం (15% ), రాష్ట్రాల జనాభా (15%), అత్యల్ప తలసరి ఆదాయం (45%), అటవీ, పర్యావరణం (10%), పన్ను వసూలులో రాష్ట్రాల సామర్థ్యం (2.5%) ఉన్న రాష్ట్రానికి అదనపు నిధులు, జనాభా నియంత్రణలో రాష్ట్రాల పని తీరు (12.5%) ఉన్నాయి. 70వ దశకం మధ్యలో భారత దేశం తన జనాభా పెరుగుదలను నియంత్రించే ప్రయత్నాలను ముమ్మరం చేయడం ప్రారంభించింది. తొలి జాతీయ జనాభా విధానాన్ని 1976లో రూపొందించారు. దీని తర్వాత ఒక్కో రాష్ట్రం ఒక్కో స్థాయిలో జనాభా నియంత్రణ ప్రారంభించింది. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు తగ్గడం మెదలైంది. కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరగలేదు. జనాభా వేగంగా పెరగడం కొనసాగింది. ఆ విధంగా 1976 తర్వాత ఏర్పాటైన ఫైనాన్స్ కమిషన్లు 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా ఉపయోగించాయి. 14వ ఆర్థిక సంఘం వరకు ఇదే పద్ధతి ఉంది.

కానీ, 15వ ఆర్థిక సంఘం తాజా జనాభా లెక్కలను ఉపయోగించాలని ఆదేశించింది. దీంతో 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. 'కేంద్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం వచ్చే రాష్ట్రాలు దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ వాటిని ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగిస్తున్నారు' అని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతం లో ఆరోపించారు. 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన సిఫార్సులు దక్షిణాది రాష్ట్రాలకు మరో షాక్ ఇచ్చాయి. జనాభా నియంత్రణలో మెరుగైన పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు అదనపు పాయింట్లు ఇస్తామని ఫైనాన్స్ కమిషన్ చెప్పగా, ప్రారంభ సంవత్సరంగా 1976కి బదులు 2011ని పరిగణనలోకి తీసుకున్నారు. దీని ఫలితంగా 1970, 80లలో జనాభాను భారీగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆశించిన ప్రయోజనం పొందలేదు. అనంతరం మీడియాలో దీనికి సంబంధించిన చర్చలు, కథనాలు వచ్చాయి. కానీ రాజకీయంగా ముందుకు కదల్లేదు. అయితే పన్నుల వసూళ్లు పంచివ్వడంలో దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే వాదన గత కొద్ది కాలంగా మళ్లీ మొదలైంది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం తమిళనాడుకు కేంద్ర ప్రభుత్వం రూ. 2,12,680 కోట్లు కేటాయించారు. రూ. 1,92,514 కోట్లు కర్ణాటక రాష్ట్రానికి పంపిణీ అయ్యింది. రూ. 2,34,013 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలి**

**- జిల్లా ఇంఛార్జి మలేరియా నివారణ అధికారి శ్రీనివాస్**



పెబ్బేరు, మార్చి 22(తీన్మార్ న్యూస్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఇంఛార్జి మలేరియా నివారణ అధికారి శ్రీనివాస్ అన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని సూచించారు. పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో అంటి లార్వా టీమ్ సభ్యులతో ఆయన పర్యటించారు. గ్రామంలో మురుగు నీటి కాల్వలను వాటర్ ట్యాంక్ గేట్ వాల్వ్యాలను పరిశీలించారు. తాగునీటి పైపులు, డ్రైనేజీల్లో మునిగి ఉండి నీరు కలుషితం కావడం, డ్రైనేజీలలో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పారిశుధ్యం లోపించిందని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి శివారెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు గంధం రాజు, శ్రీనివాసులు, ఏఎన్ఎం సరోజమ్మ, ఆశా కార్యకర్తలు సుమిత్ర, శాంతా కుమారి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గని జోరు కాంగ్రెస్‌లో చేరికల స్పీడ్

**- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేతలు**

**- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం**

**- కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ**

**- ప్రజాపాలన కు ఆకర్షితులై పార్టీలోకి**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి**





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ మండ్ల మణి వర్ధన్, బండలి, ఆర్టీసీ ఆంజనేయులు మరియు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెంటన్న యాదవ్, వెంకటేష్, వెంకటేష్ గౌడ్, విజయ్కుమార్, అంజి, సురేష్, రాఘవేంద్ర, వాకిటి మురళి, రాఘవేంద్ర, కుమ్మరి శేఖర్, ఇమామ్, అసిఫ్, ఖాజా తదితరులు గ్రామ మరియు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంబిసి కార్పోరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కి శుభాకాంక్షల వెల్లువ

**- అభినందనలు తెలియజేసిన వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు**

**- వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి**



ఇబ్రహీంపట్నం, మార్చి 22(తీన్మార్ న్యూస్):- డ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించె విధంగా చూడాలని వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు నూతనంగా ఎన్నికైన ఎంబిసి కార్పోరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎంబిసి కార్పోరేషన్ చైర్మన్ గా జెరిపేటి జైపాల్ ను నియమించడం పట్ల వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్ ను వారి నివాసం లో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని కోరారు. వడ్డెర వృత్తిదారుల హక్కులైన గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కుల కోసం, 10 లక్షల భీమా కోసం కృషి చేయాలని కోరారు. వడ్డెర కార్పోరేషన్ కొరకు, నిధుల మంజూరు కై కృషి చేయాలని కోరారు. కాంట్రాక్టు పనుల్లో 30 శాతం రిజర్వేషన్లు కోసం, ఎలాంటి ఇఎండి లేకుండా కాంట్రాక్టు పనుల్లో 5 కోట్ల రూపాయల వరకు పనులు కల్పించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్, రాష్ట్ర సలహాదారులు రూపని లోకనాథం, రాష్ట్ర నాయకులు ఇడగొట్టి ఓడ్డన్న, కోమ్మరాజుల శ్రీనివాస్, నర్ర పాండు, నాయకులు వేముల మల్లేష్, వడ్డెర సంఘం రాష్ట్ర కన్వీనర్ గోగుల పాంచన్ శ్రీను, క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండల కేంద్రంలో బిజెపి మండల విస్తృత సమావేశం

**- హాజరైన జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కుమార స్వామి**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కేంద్రం లో బీజేపీ మండల విశ్రుత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతయ్య సమావేశానికి అధ్యకునిగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కుమారస్వామి, మరియు బీజేవైఎం ఉపాధ్యక్షుడు అరవింద్, మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో ఇంట్లో శక్తి కేంద్రా ఇన్చార్జిస్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు జిల్లా నాయకులు. సీనియర్స్ అందరూ పాల్గొన్నారు. పార్టీ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై దశ నిర్దేశం చేశారు.




ఎంపీ అభ్యర్థి భరత్ కుమార్ వనపర్తి జిల్లాలో 24 తారీకు రోజున జిల్లా సమావేశంలో భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొనాలని కోరడమైనది.

# ఎన్నికల ప్రచార రథాని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆత్మకూర్, మార్చి 22(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం పరిధిలోని మక్తల్ ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం రోజు మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచార రథాని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జండా ఊపి ప్రారంభించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ బ్యాలెట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలకి హాజరైన మక్తల్ ఎమ్మెల్యే



ఆత్మకూర్, మార్చి 22(తీన్మార్ న్యూస్): మహబూబ్నగర్ బృందావన్ గార్డెన్ లో శుక్రవారం రోజు వివాహ వేడుకల్లో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. వీరి వెంట మాగనూరు మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్, మక్తల్ పార్టీ అధ్యక్షులు బి.గణేష్, సాయి ఫైనాన్స్ శ్రీనివాస్ గాయత్రి అనిల్, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి మోడీ సంక్షేమం




దేవరకద్ర ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, నర్సింగాపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రతి ఇంటికి చేరే విధంగా మోడీ ప్రవేశపెట్టిన అటువంటి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం అదేవిధంగా ఉజ్వల పథకం ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి సురక్ష బీమా యోజన మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం వివిధ గ్రామీణ ప్రాంతాలలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బిట్లి రాజశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి కురుమూర్తి శరత్ మధు, ఆంజనేయులు, దేవేందర్, మహేష్, తిరుపతి, బిజెపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిజిటల్ ఎక్రే మిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఆత్మకూర్, మార్చి 22(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని పట్టణ కేంద్రంలో పాత ఆంధ్ర బ్యాంక్ లైన్ లో శుక్రవారం రోజు కిరణ్ దయాగ్నస్టిక్ సెంటర్లో నూతన డిజిటల్ ఎక్రే మిషను మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం దయాగ్నస్టిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు.

# ట్రాక్టరు, బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



దేవరకొండ, మార్చి 22(తీన్మార్ న్యూస్): డిండి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ట్రాక్టర్ యుటర్న్ తీసుకుంటుండగా బైకు తో వచ్చిన వ్యక్తి ట్రాక్టర్ను బలంగా ఢీకొట్టాడు దీంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తి నగర దుబ్బ తండకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. గాయాలపాలైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ట్రాక్టర్ను బైక్ను స్వాధీనం చేసుకున్నారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గవ్వల సిద్ధేశ్వర్



రాజాపేట, మార్చి 22(తీన్మార్ న్యూస్): రాజాపేట బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా గవ్వల సిద్ధేశ్వర్ నాలుగోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజపేట మండలంలోని బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గవ్వల సిద్దేశ్వర్ స్వగ్రామమైన నమిల వాసులు ప్రత్యేకంగా అభినందించారు. సత్కరించారు. ఎవరే పార్టీలో అజాతశత్రువుగా కొనసాగుతున్న గవ్వల సిద్ధేశ్వర్ పార్టీ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ఎనలేని కృషి చేస్తూ అందరి ప్రశంసలు పొందుతూ వస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# మోదీ పథకాలు గడపగడపకు వివరించాలి

**- బూర నర్సయ్య గౌడ్ గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్**



రాజాపేట, మార్చి 22(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ మోడీ పథకాలు గడపగడపకు వివరించాలని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపులో ప్రతి బిజెపి కార్యకర్త, నాయకులు భాగస్వాములు కావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజపేటలో భారతీయ జనతా పార్టీ రాజపేట మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బిజెపి నూతన మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ భువనగిరి నియోజకవర్గంలో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు ప్రతిఒక్క కార్యకర్త సైనికునిగా పనిచేయాలని అలాగే కేంద్రప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి గడపగడపకు వెళ్లి వివరించి బీజేపీ కమలంపువ్వు గుర్తుకు ఓటువేసే విధంగా ప్రచారం నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాసరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, గిరిజనమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా గణేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నెమిల మాజీ సర్పంచ్ మమతా రమేష్, దాచేపల్లి శ్రీనివాసు, పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు, మండల మహిళా అధ్యక్షురాలు బూర్గు రాణి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి బూర్గు శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, రామకృష్ణ రాజం నగేష్, రాజు శివ గణేష్ పెంట నాగరాజు, కోయ మధు, గుజ్జ రామచంద్రం, నవీన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



ఆత్మకూర్, మార్చి 22(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, మోట్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు శుక్రవారం రోజు వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు గ్రామంలోని ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తూ ఈ చట్టాన్ని ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. మండలంలోని ఉపాధి కూలీలకు ఒక్క జాబ్ కార్డులో ఉన్న కుటుంబం మొత్తానికి 100 రోజుల పని చేస్తున్నారని ఈ పద్ధతిలో కూలి కుటుంబాలు చాలా నష్ట పోతున్నాయని ప్రతి ఒక్కరికి ఒక జాబ్ కార్డు కేటాయించి 200 రోజులు పని కల్పించాలని, పని ప్రదేశాలలో టెంట్లు మెడికల్ కిట్లు సప్లై చేయాలని, కూలీలకు రోజుకు 800 రూపాయలు కూలి ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మోట్లంపల్లి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# బహుజన వాదం కోసమే కట్టుబడి ఉన్నా...

**- ఎలాంటి ఘటనలు జరిగిన పార్టీ మారే ప్రసక్తే లేదు...**

**- బీఎస్పీ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**

**- నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): ఎవరెన్ని ఆశలు పెట్టిన తలొగ్గేది లేదని, బహుజన వాదం కోసమే కట్టుబడి ఉన్నానని నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. బహుజన వాదం అని చెప్పి, నమ్ముకున్న కార్యకర్తలను నట్టింట ముంచి మధ్యలో వదిలేసి వెళ్లిపోయారని అన్నారు. శుక్రవారం నాడు నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీలలో నాయకులు వస్తుంటారు, పోతుంటారు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని, అందరికీ వెన్నంటుగా ఉండి, అండగా ఉంటానని బీఎస్పీ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జి మేడి ప్రియదర్శిని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నరసింహ యాదవ్, నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్స్ మునుగోటి సత్తయ్య, చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల మండలం అధ్యక్షులు జోగు శేఖర్, రామన్నపేట మండల ఉపాధ్యక్షులుగుని రాజు,ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, మండల కోశాధికారి గట్టు రమేష్,మండల మహిళా కన్వీనర్,బందెల అనిత, నాయకులు బాలాగోని మల్లయ్య గౌడ్,బుస్సు శ్రీకాంత్,రవి,యోగి, రామ్ కుమార్ బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ 93వ వర్ధంతిని జయప్రదం చేయండి



ఆత్మకూర్, మార్చి 22(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు టి రాఘవేంద్ర డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు బి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు అజయ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, డివైఎఫ్ఐ మండల నాయకులు ప్రతిష్ లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఉరికంబమును ముద్దాడిన భగత్ సింగ్ విప్లవకేరాటం అని అన్నారు. 23న అమరచింత మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జాన్ వెస్లీ హాజరవుతారని మండలంలోని వివిధ గ్రామాల పట్టణాల యువత భగత్ సింగ్ వర్ధంతిని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, వెంకటేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వివాదంగా మారిన పాముకుంట గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

**- ఏడు సంవత్సరాల కింద ప్రభుత్వ నిధులతో పనులు**

**- స్థలం తనదేనంటూ కట్టడాన్ని కూల్చివేసిన యజమాని**

**- ఉన్నతాధికారుల వద్దకు చేరిన ఫిర్యాదులు**



రాజపేట, మార్చి 22(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, పాముకుంట గ్రామంలో ఏడు సంవత్సరాల క్రితం ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయం కోసం చేపట్టిన నిర్మాణ స్థలం తనదేనంటూ రంగ బాలస్వామి అనే వ్యక్తి కూల్చివేయడంతో సమస్య మొదలై పరిధిలు దాటి జిల్లా అధికారుల, పోలీసుల వద్దకు చేరింది. దీంతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే రాజపేట మండలం పాముకుంట గ్రామంలో 2017 సంవత్సరంలో అప్పటి సర్పంచి జన్నెపల్లి జ్యోతి, కార్యదర్శి గనగాని శంకర్ గౌడ్, పాలకవర్గం ఫిబ్రవరి 20వ తేదీన చేసిన తీర్మానం ప్రకారం రంగ బాలస్వామి కి చెందిన సుమారు 227 గజాల ఇంటి స్థలంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 13 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు కాగితాలు చెబుతున్నాయి. ఆ సమయంలో ఉపేందర్ అనే వ్యక్తి కాంట్రాక్టర్ గా నిర్మాణం పనులు సుమారు



రూ. 1,70,000/- రూపాయల పనులు అయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అందుకు సంబంధిత బ్యాంకు ఉపాధి కూలీల వివరాలు డబ్బులు డ్రా చేసిన వివరాలను ఆధారాలతో పలువురు గ్రామస్తులు తెలియజేశారు. అప్పటి పంచాయతీరాజ్ డిప్యూటీ ఏఈ వెంకటేశ్వర 30 మార్చి 2017లో డబ్బులు మంజూరి చేసినట్లు సంబంధిత ఆధారాలు అందజేశారు. అట్టి నిర్మాణాన్ని ఇటీవల గ్రామపంచాయతీ రికార్డులో పేరు వస్తున్న రంగ బాలస్వామి స్థలం తనదేనంటూ ధ్వంసం చేశారు. ఈ విషయంపై గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదులు చేశారు. సంబంధిత ఆధారాలను గ్రామస్తులు వారికి అందజేశారు. గ్రామపంచాయతీ ఆస్తిని, ప్రభుత్వ నిధులతో ధ్వంసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని, గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈనెల 23వ తేదీన రాజపేట మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం లో వినతి పత్రం అందజేసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ను వివరణ కోరగా గ్రామపంచాయతీ రికార్డులో రంగబాల స్వామి పేరు ఉందని, అట్టి స్థలంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మాణం జరిగిందని ఇట్టి విషయాన్ని అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు. ఇటీవల పోలీసులు కూడా సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టినట్టు కార్యదర్శి చెప్పారు.

# రాష్ట్రంలో అరుణమ్మ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో బి.కొండయ్య**





ఆత్మకూర్, మార్చి 22(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఏ.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి బొక్క బాల్రెడ్డి, హాజరై ముఖ్య నాయకులకు దిశ నిర్దేశం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ ని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, విద్యాసాగర్, ప్రతాప్ రెడ్డి, కల్లూరి నాగప్ప, భీమ్ రెడ్డి, బుడ్డన్న, నారాయణ, మల్లికార్జున్, రాజశేఖర్ రెడ్డి, కొండయ్య, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, క్యామ భాస్కర్, హరీష్, నరసింహ, నరేందర్, లింగం, రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలి

**- అవగాహన సదస్సు కల్పించిన ఇబ్రహీంపట్నం ఎ సి పి కె పి వి రాజు**



ఇబ్రహీంపట్నం, మార్చి 22(తీన్మార్ న్యూస్ ): ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో యువతకు, పెద్దలకు ఏర్పాటు చేసిన ఎలక్షన్ నియమావళి అవగాహన సదస్సులో ఇబ్రహీంపట్నం ఎ సి పి కె పి వి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. యాభై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తామన్నారు. అలానే గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని, ఒక వేళ ఎక్కడైనా గొడవలు జరిగితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, ఎలక్షన్ కు సంబంధించి ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోదలిస్తే సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు, అధికారులకు సహకరించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచాల సీఐ బబ్యా నాయక్, ఎస్సై రవి కుమార్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెదిరె సికిందర్ రెడ్డి, ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షుడు రావుల రాఘవ, మంచాల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రావుల నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల సెక్రటరీ కుకుడాల నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దాసరమోని అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు జిలమోని శ్రీనివాస్, పంబాల శ్రావణ్, ఆడెపు మధు, కొల్లోజు విశ్వనాథ చారి, పంబాల కిషోర్, కొల్లోజు వికాస్ చారి, రావుల వంశీ, మెడమోని శేఖర్, సాతిరి పృథ్వీ, పంబాల శ్రావణ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్ల్స్ ఎంపవర్మెంట్ త్రు ఎడ్యుకేషనల్ బీజ్జు బిపి





భువనగిరి టౌన్, మార్చి 22(తీన్మార్ న్యూస్): పట్టణంలోని స్థానిక కిసాన్ నగర్ గల విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్, భువనగిరి పాఠశాల యందు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో గర్ల్ ఎంపవర్మెంట్ త్రు ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ప్రయాణికుడు బిజ్జు బిపి హాజరై మాట్లాడుతూ దేశ పర్యటన లో భాగంగా ఇప్పటి వరకు 82 రోజులు నుండి ప్రయాణిస్తూ శుక్రవారం రోజున భువనగిరి గల విజ్ఞాన్ స్కూల్ లో ముఖ్య అదితి గా హాజరై పాఠశాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు అధికారం యొక్క ప్రాముఖ్యతను తన మాటలలో తెలియజేసి ముఖ్యంగా విద్యార్థులకు మానసికంగా శారీరకంగా ఆర్థికంగా మరియు సామాజికంగా ఉన్నటువంటి అధికారులను వివరిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల డా.జలంధర్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు పి.కొండల్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ సెక్రటరీ మొహమ్మద్ అనీస్ మెహమూన్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల డిమాండ్ తీరేదాకా పోరాడుదాం

**- విజయరాములు**



ఆత్మకూరు, మార్చి 22(తీన్మార్ న్యూస్): బీడీ కార్మికుల డిమాండ్లు నెరవేరే దాకా పోరాటం చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి, బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర నేత విజయ రాములు పిలుపునిచ్చారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీడీ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. బీడీ కంపెనీల యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు ఇచ్చారు. అనంతరం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష తదితరులు మాట్లాడారు. 1000 బీడీలకు కూలి రూ. 350 ఇవ్వాలన్నారు. కార్మికులకు పిఎఫ్, గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. బీడీల తయారీకి నాణ్యమైన ఆకు, పొగాకును చేయాలన్నారు. బీడీలు తగ్గాయని జరిమానా విధించడం మానాలన్నారు. సిపిఐ, ఏఐటియుసి, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్యాంసుందర్, మోష, రాబర్ట్, శ్రీహరి, అబ్రహం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి నియోజకవర్గంలో మున్సిపల్ చైర్ పర్సన్ హామీ మూడు నెలల ముచ్చట



- అధికారం నా చెప్పు చేతల్లో ఉంటుంది
- ప్రభుత్వ స్థలంలోని భారీ పరిశ్రమకు హామీ
- ప్రభుత్వం మారిన తర్వాత హామీ ఇచ్చిన నాయకుని పరిస్థితి ఎటో ఆ పరిశ్రమ పరిస్థితి ఏంటో
- పూర్తి వివరాలు త్వరలో మీ ముందుకు

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 22 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ చైర్ పర్సన్ గతంలో ప్రభుత్వం చెప్పు చేతల్లో ఉన్నందువలన ప్రభుత్వ స్థలంలోని భారీ పరిశ్రమకు ప్రభుత్వ భూమిని ఎవరికి తెలియకుండా లక్షల్లో అమ్ముకున్నాడు. మున్సిపల్ చైర్పర్సన్ ఆ పరిశ్రమ వ్యవస్థాపకుని తో మాట్లాడుతూ ఇప్పుడు మరియు ముందు వచ్చేది కూడా మన ప్రభుత్వమే, నేను చైర్ పర్సన్ పదవి కోసం కొన్ని లక్షలు ఖర్చు పెట్టాను ఇప్పుడు మీరు ప్రభుత్వ స్థలంలోని పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నందువలన మొత్తం ఖర్చు మీరే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ వ్యవస్థాపకుడు భారీ మూల్యని చెల్లించాడు. నేడు ఆ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి ఇప్పుడు హామీ ఇచ్చిన నాయకుని పరిస్థితి మరియు ఆ పరిశ్రమ పరిస్థితి ఏంటో అని ఎదురు చూడవలసి వస్తుంది.

# గుడిబండ రవి ఘర్ త్వరలో బిజెపి గూటికి

- బిజెపి అధిష్టానంతో చర్చలు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): అడ్డాకుల మండలం, గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిబండ రవీందర్ త్వరలో బిజెపిలో చేరనున్నట్లు (గర్వాపస్ ) సమాచారం. కాంగ్రెస్ నాయకుల తీరుపై అతను అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో గుడిబండ రవీందర్ బిజెపి పార్టీలో ఉండి, అడ్డాకుల ఉమ్మడి మండలంలో పార్టీని ముందుకు నడిపిస్తూ అధిష్టానం ఆదేశానుసారం, క్రమశిక్షణతో ఉండి పార్టీ పటిష్టత కొరకు కృషి చేశారు. కొన్ని పరిస్థితుల ప్రభావం కారణంగా కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతం కృషి చేస్తూ ముందుకు సాగారు. ప్రస్తుతం మండలంలో కాంగ్రెస్ నాయకులు ఒంటెద్దు పోకడ నచ్చకపోవడంతో మళ్లీ సొంతగూటికి చేరేందుకు సన్నద్ధమవుతున్నారు. గద్వాల జేజమ్మ ప్రస్తుత ఎంపీ అభ్యర్థి డీకే అరుణ తో సన్నిహితం అలాగే దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి డోకుర్ పవన్ కుమార్ రెడ్డి తో ఉన్న సత్సం బంధాలు గర్వపసికి బలం చేకూరుస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే బీజేపీ అధిష్టానంతో పెద్దలతో బిజెపి పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు పూర్తయినట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో సొంత గూటికి బిజెపిలోకి గుడిబండ రవీందర్ చేరనున్నారు. గత రెండు మూడు రోజుల క్రితం అడ్డాకుల మండలంలోని బిజెపి నాయకులు కొందరు పార్టీ పదవులకు రాజీనామా చేసి పార్టీలో కొనసాగుతామని పదవులకు రాజీనామా చేశారు. గుడిబండ రవి బిజెపిలో చేరడంతో పార్టీకి పూర్వ వైభవం వచ్చి బోలోపేతమే కాకుండా ప్రస్తుత ఎంపీ ఎలక్షన్లో పార్టీకి మేలు జరగనుందని మండలంలోని కొందరు బిజెపి శ్రేణులు నాయకులు గుసగుసలు చేస్తున్నారు.

# తల్లిదండ్రులకు చేదోడుగా ఆడపిల్లలే ఎక్కువ

- ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా పెంచాలి
- అమ్మాయిలకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ అవగాహన ఉండాలి
- చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రవిరాజు
- జిల్లా బాలల పరిరక్షణ ఔట్రీచ్ వర్కర్ జీవిత




దేవరకద్ర ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): తల్లిదండ్రులకు భవిష్యత్తులో చేదోడుగా ఉండేది మగ పిల్లలు మాత్రమే కాదని ఆడపిల్లలు కూడా చూసుకోగలరని చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రవిరాజు, జిల్లా బాలల పరిరక్షణ ఔట్రీచ్ వర్కర్ జీవిత అన్నారు. మహాత్మ గాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పనిచేసే కూలీల పనిలో భాగంగా వనపర్తి జిల్లా మదనాపురం మండలంలో చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రవిరాజు 1098 మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ఔట్రీచ్ వర్కర్ జీవిత వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలి పనులు చేసే కూలి వారితో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి వారితో చర్చిస్తూ వారి కుటుంబాలలో జరిగే బాల్యవివాహాలను నిలిపివేయడానికి మరియు అసాంఘిక దురాచారమైన వాటిని రూపుమాపాలని తెలిపారు. పనిచేసే వారందరి సమక్షంలో ప్రమాణం చేయించారు. అదేవిధంగా ఆడపిల్లల్ని మగ పిల్లలతో సమానంగాపెంచాలని వారిని వివక్షతో చూడకూడదని ఒకప్పుడు ఆడపిల్లలు ను వివక్షతతో చూసినందుకు గాను నేటి సమాజంలో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు. ఆడపిల్లల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అందువలన ఆడపిల్లలను చదివించాలని కోరారు. వారి యొక్క భవిష్యత్తును వారే తీర్చి దిద్దుకునే విధంగా చేయాలని ఒకరి మీద ఆధారపడకుండా ఉండాలని సూచించారు. వారిని ఉన్నత భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా ఉంచాలని తెలిపారు. తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్ళినప్పుడు ఇంటిదగ్గర ఆడపిల్లలను చిన్న పిల్లలను ఉంచే ముందు జాగ్రత్తలు వహించాలని ఒంటరిగా ఉంచరాదని అమ్మాయిలపై లైంగిక దాడులు దృష్టిలో పెట్టుకొని చూసుకోవాలని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా అమ్మాయిలకు తాము శారీరకంగా జాగ్రత్తలు వహించాలని గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి వారి యొక్కమనోభావాలు దెబ్బతినకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.

# భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాల్లో ముందుకెళ్లాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత ఉద్యమ కెరటం భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, సంఘం జిల్లా కార్యదర్శి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి వ్యక్తి భగత్సింగ్ అని 23 సంవత్సరాలకే ఉరి కంబాన్ని సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించినటువంటి వ్యక్తి భగత్ సింగ్ అని ఆయన ఉద్యమ స్ఫూర్తితో నేటి యువత విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం ముందుకెళ్లాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాజు సహాయ కార్యదర్శులు సరళ, సాయి, వెంకటేష్, నాయకులు తరుణ్, మహేష్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, మార్చి 22(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం దగ్గర జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన మాగనూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఈ వెంకటయ్య గౌడ్ మహబూబ్నగర్ జిల్లా ఎస్వీఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను శుక్రవారం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పరామర్శించారు.

అనంతరం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నరసింహారెడ్డి, వాకిటి శ్రీనివాస్, మక్తల్ బిల్డప్ తాయప్ప, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# కందూర్ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, అడ్డాకుల మండలం, కందూర్ గ్రామంలోని శ్రీశ్రీ రామలింగేశ్వర్ స్వామి సన్నిధిలో పార్వతి పరమేశ్వరుని కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుని అనంతరం దేవస్థానం ఆవరణలో బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన బండ లాగుడు పోటీలను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి ప్రారంబించారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం సిసి రోడ్డుకు డ్రిల్లింగ్

- అధికారుల ముందస్తు చర్యలు శూన్యం, ధ్వంసం అవుతున్న రోడ్లు



శాయంపేట : కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన సిసి రోడ్డును మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం డ్రిల్లింగ్ చేస్తూ రంధ్రాలు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలతో రోడ్లు ధ్వంసం అవుతున్నట్లు ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. మండలంలోని మాందారిపేట స్టేజి నుండి ప్రగతి సింగారం వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో రోడ్డు విస్తరణ పనులకు 6 కోట్ల 9 లక్షల నిధులతో పనులను చేపట్టారు.

ఈ నిధులతో పాటు ఈజీఎస్ నిధులను కలిపి శాయంపేట మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు పనులు చేపడుతుండగానే మిషన్ భగీరథ పైప్ లైన్లు చాలా చోట్ల పగిలిపోవడంతో పైపులైను తొలగించారు. కొన్నిచోట్ల మరమ్మతులు చేశారు. రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పుడు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ముందస్తుగా రోడ్డు కింద ఎలాంటి పైపులైను వెయ్యలేదు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక రోడ్డు కింద ఉన్న భగీరథ పైపులైను తరచూ లీకేజీలు కావడంతో జెసిబి తో రోడ్డు కింద మట్టి తవ్వకాలు చేపట్టి పైపులైను మరమ్మత్తు చేస్తున్నారు. చాలాచోట్ల లీకేజీలు కావడంతో ఇటీవల రోడ్డు పక్కన ప్రత్యేకంగా పెద్ద పైపులైను వేశారు. ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలో గురువారం మిషన్ భగీరథ పైప్ లైన్ వేయడానికి సిసి రోడ్డును డ్రిల్లింగ్ చేసి పైపులైను వేశారు. అధికారులు ముందస్తు ఆలోచనలు లేకుండా కోట్లాది రూపాయల ప్రజాధనంతో వేసిన రోడ్లను తవ్వకాలు చేపడితే రోడ్లు అధ్వానంగా మారతాయని ప్రజలు బహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

# సొంత భవనానికి మోక్షమెప్పుడో .?

- సొంత భవనం లేక..సమావేశం నిర్వహణ గగనం



వీర్నపల్లి : మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరితే పొదుపు చేయడం అలవాటుగా మారుతుంది. బ్యాంకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తాయి. దీనివల్ల మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. ఇదే ఉద్దేశంతో మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరుతున్నారు. మహిళలందరు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే ఆయా కుటుంబాలకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది. గ్రామైక్య సంఘాలు, మండల సమాఖ్యలు పొదుపు సంఘాలను సరైన మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్థాయి. వీర్నపల్లి మండలంలో 17 గ్రామాల్లో మహిళ స్వశక్తి సంఘాలు 341, గ్రామాలలో మహిళ సంఘాలలో చేరిన సభ్యులు 3944 మంది మహిళలు, గ్రామ సమైక్య సంఘాలు( వివో లు) 18 ,గ్రామాల్లో మహిళ గ్రామైక్య సంఘాలు నెలకు రెండు సమావేశాలు నిర్వహిస్తుంటారు. మండలంలోని 17 గ్రామాలలో గ్రామైక్య సంఘాల భవనాలు కంచర్ల, గర్జన పల్లి, అడవి పదిర మూడు గ్రామాల్లో ఉన్నవి. 14 గ్రామాలలో సొంత భవనాలు లేక చెట్ల కింద అద్దె భవనాల్లో గ్రామ పంచాయతి లో సమావేశాలు నిర్వహిస్తుంటారు. వీర్నపల్లి నూతన మండలంగా ఏర్పడి ఏడు ఎండ్లు గడిచిన మండల సమాఖ్య భవనం లేక అద్దె భవనాల్లో సమావేశాలు కార్యాలయం విధులు నిర్వహిస్తున్నారు . ప్రస్తుతం గ్రామ పంచాయతి పాత బిల్డింగ్ లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సేర్ఫ్) కార్యాలయం కొనసాగుతుంది . పాత గ్రామ పంచాయతి బిల్డింగ్ కావడంతో అకాల వర్షం కు వర్షపు నీరు కార్యాలయంలోకి రావడం తో బురదతో సమావేశాల కు ఇబ్బంది గా మారింది. ఇరుకగా ఉండటంతో సమావేశాలు, కార్యాలయ నిర్వాణ ఒకే గదిలో సమావేశాలు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామూ సమ్మెక్య సంబంధించిన దస్తవేదులు భద్రపరచడం ఇబ్బందిగా మారింది. సమావేశాలు నిర్వహిస్తే మహిళలకు కనీస వసతులు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. సొంత భవనలకు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని మహిళ సంఘాలు, సభ్యులూ కోరుతున్నారు

# వేసవి భత్యం ఉన్నట్టా..లేనట్టా ?

- మూడేండ్లుగా ఉపాధి కూలీల నిరీక్షణ
- మార్గదర్శకాలు రాలేదంటున్న అధికారులు



మల్హార్‌రావు: ఉన్న ఊరిలోనే నిరుపేదలకు పనులు కల్పించే ఉద్దేశంతో యూపీఏ హయాంలో కమ్యూనిస్టుల పోరాటంతో వచ్చిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం రోజు రోజుకూ నిర్వీర్యమవుతోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక కొత్త కొత్త నిబంధనలు పెట్టడమే కాకుండా.. చట్టానికి నిధుల కేటాయింపులో భారీగా కోతలు విధించింది. అందులో భాగంగానే వేసవి భత్యం చెల్లింపు ఆగిపోయింది. వ్యవసాయ పనులు పూర్తైన తరువాత అంటే వేసవిలో ఉపాధి పనులు జోరుగా సాగుతుంటాయి. అయితే ఏటా అమలు చేసే వేసవి భత్యం విషయంపై ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలూ రాకపోవడంతో సందిగ్ధం నెలకొంది. మూడేండ్లుగా ఆ ఊసే లేకపోవడంతో ఉపాధి కూలీలు డోలాయమానంలో పడ్డారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండలంలోని 15 గ్రామాల్లో ఉపాధి పనులు సాగుతున్నాయి. రోజురోజుకూ కూలీల సంఖ్య పెరుగుతోంది. మండల ఏపీఓ హరీష్ ఆధ్వర్యంలో కూలీలను పర్యవేక్షణ చేస్తున్నారు. మండలంలో ఉపాధిహామీలో మొత్తం 8,441 కుటుంబాలకు జాబ్ కార్డులు ఉన్నాయి. వీరిలో 11,078మంది సభ్యులుగా ఉన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో(2023-24) 4178 కుటుంబాలు (11078మంది కూలీలు) హాజరు కాగా, 19,6789 పని దినాలు చేశారు. ఒక్కొక్క కూలికి నిత్యం రూ. 190.08 నుంచి రూ. 200 వరకు చెల్లిస్తున్నారు. ఏటా ఫిబ్రవరి నుంచి జూన్ వరకు ఉపాధి పనులు ఎక్కువగా జరుగుతాయి. ఎండల తీవ్రత నేపథ్యంలో పూర్తిస్థాయిలో పనులు చేయలేని పరిస్థితిలో వేసవి భత్యం అమలు చేసేవారు. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి, ఏప్రిల్లో 25శాతం, మేలో 30 శాతం, జూన్లో 25 శాతం అందించేవారు.

## మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల రాజీనామాలు ఆమోదం

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ల రాజీనామాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ఆమోదించారు. ఈనెల 19న మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గట్టు యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు సంబంధిత పాలకవర్గ కౌన్సిలర్లతో కలిసి కమిషనర్ పూర్ణచందర్ కు రాజీనామ పత్రాలు అందజేశారు. ఈ మేరకు పూర్ణచందర్ వారి రాజీనామా పత్రాలను జిల్లా కలెక్టర్ కు నివేదించగా కలెక్టర్ వారి రాజీనామాలను శుక్రవారం ఆమోదించారు.

## మల్లురవి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 22(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు మల్లురవి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయడంతో, మాజీ ఎంపీ మల్లురవి ని, హైదరాబాదులోని ఆయన నివాసంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి అత్యధిక మెజారిటీతో మల్లు రవి నీ గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి పేర్కొన్నారు.

# అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**– మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్ : ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలు స్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించేందుకు ప్రేరణ లభిస్తుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమని మంత్రి తెలిపారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని (మార్చి 21) పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. అడవులను సంరక్షించుకునే దిశగా ప్రజలకు అవగాహన కలిగించే నిమిత్తం ప్రతి యేడు మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ సంవత్సరం 'అడవులు, ఆవిష్కరణలు : మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు' థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని



పేర్కొన్నారు. అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

# హైకోర్టులో ప్రణీత్‌రావుకు చుక్కెదురు

హైదరాబాద్: ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ డీఎస్పీ ప్రణీత్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది.

తనను పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నాంపల్లి కోర్టు జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో కింది కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ జీ రాధారాణి తీర్పు వెలువరించారు. కాగా, ప్రణీత్‌రావు పిటిషన్‌పై బుధవారం వాదనలు ముగియగా, తీర్పును నేటికి రిజర్వు చేసిన విషయం తెలిసిందే.

అంతకుముందు పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదన వినిపిస్తూ.. ఈ కేసుకు సంబంధించిన వాస్తవాలను కింది కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌ను పోలీస్ కస్టీకి అప్పగించిందని తెలిపారు. కస్టడీకి సంబంధించిన నిబంధనలను పోలీసులు పాటించడం లేదని, కార్యాలయ పనివేళల్లో కాకుండా ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు ప్రణీత్‌ను విచారిస్తున్నారని, విరామం లేకుండా 12 గంటలపాటు విచారణ జరపడం చట్ట వ్యతిరేకమని వివరించారు. ఈ విచారణకు ప్రణీత్ బంధువులను, న్యాయవాదిని అనుమతించడం లేదని, దర్యాప్తునకు సంబంధించిన అంశాలను పోలీసులు ఉద్దేశపూర్వకంగా



మీడియాకు లీక్ చేసి ప్రణీత్ పరువుకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. పోలీసుల కస్టడీ, దర్యాప్తు నిర్దిష్ట ప్రదేశంలో జరిగేలా చూడాలని, ఇంటరాగేషన్‌లో ఏఎస్పీ డీ రమేశ్ పాల్గొనకుండా కట్టడి చేయాలని కోరారు. అనంతరం పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదిస్తూ.. ప్రణీత్‌రావుపై దర్యాప్తు చట్ట ప్రకారమే జరగుతున్నదని, విచారణ సమయంలో పోలీసులు ఆయన న్యాయవాదులను అనుమతిస్తున్నారని తెలిపారు. ప్రణీత్ తన న్యాయవాది ఫోన్ నుంచే తల్లిదండ్రులతో మాట్లాడుతున్నాడని చెప్పారు. పిటిషనర్ నుంచి కీలక విషయాలను రాబట్టాల్సి ఉన్నందున పోలీస్ కస్టడీ యథావిధిగా కొనసాగించాలని కోరారు.

# జీరో బిల్లు రానివారికి ప్రత్యేక కౌంటర్లు.. పత్రాలతో సంప్రదిస్తే వెంటనే సవరణ: ప్రభుత్వం

**– ఎంపీడీవో, మున్సిపల్, సరిల్ ఆఫీసుల్లో ఏర్పాటు**

హైదరాబాద్: అన్ని అర్హతలు ఉండీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు రానివారికోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం తెలిపింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని, పథకంలో లబ్ధి పొందేందుకు అర్హులైనా కూడా యూనిక్ సర్వీస్ (యూఎస్‌సీ) నెంబర్, ఆహారభద్రత వివరాలు తప్పుగా నమోదు వంటి కారణాల వల్ల అనేక మంది జీరో బిల్లుకు దూరమయ్యారు. ఇలాంటి వారు తమ వివరాలు సరి చేసుకునేందుకు మండల పరిషత్తు, మున్సిపల్, జీహెచ్ఎంసీ సరిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం




పేర్కొన్నది. ఇది ఒక నిరంతర ప్రక్రియ అని తెలిపింది.

# కుల గణన ఇందిర, రాజీవ్ గాంధీల వారసత్వానికి అవమానం.. కాంగ్రెస్

హైదరాబాద్: కుల గణనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ శర్మ చేసిన కామెంట్లు ఇప్పుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారుతున్నాయి. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు రాసిన లేఖలో ఇంట్రెస్టింగ్ విషయాలు యాడ్ చేశారు. కుల ప్రాతిపదికన జనాభా గణనను డిమాండ్ చేయడం అంటే మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలను అవమానించినట్లేనని అన్నారు. ఇది వారి వారసత్వానికి విరుద్ధమని చెప్పారు. కులం ఆధారంగా జనాభాను గణించడం ప్రజాస్వామ్యానికి హానికరమని లేఖలో పేర్కొన్నారు. తద్వారా రాజకీయ ప్రత్యర్థులు తీవ్ర విమర్శలు చేసే అవకాశం ఉందని జోస్యం చెప్పారు.

శర్మ తాను రాసిన లేఖలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1980లో చేసిన వాఖ్యలను జత చేశారు. "భారత్ లో కులాన్ని నిర్వచిస్తే అది మనకే ఇబ్బంది. పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో కులతత్వం అంశంగా పెడితే ఇబ్బందులు తప్పవు. ఫలితంగా ఈ దేశం విడిపోయే అవకాశం ఉంది. దాన్ని కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదు." అని ఇందిరా గాంధీ చెప్పినట్లుగా శర్మ తెలిపారు.



దీన్ని బట్టి చూస్తే కుల గణన చేయడం కాంగ్రెస్ పార్టీ ఆలోచన కాదని స్పష్టం చేశారు.

వాస్తవానికి కుల గణనను డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని డిమాండ్ చేస్త్తురు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత ఆనంద్ శర్మ చేసిన కామెంట్లు వైరల్ గా మారుతున్నాయి.

# చేర్యాల ప్రాంత అభివృద్ధే నా లక్ష్యం

చేర్యాల, మార్చి 21 : చేర్యాల ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని, పాత నియోజకవర్గం చేర్యాలకు పూర్వ వైభవం తీసుకువస్తానాని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.

గురువారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని దానంపల్లి, చిట్యాల గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో నియోజకవర్గ కేంద్రంగా వెలుగొందిన చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూళిమిట్ట ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇటీవల చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు.

ఖచ్చితంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ అవుతుందన్నారు. అంతకుముందు ఇటీవల రంగనాయక్‌సాగర్ ప్రాజెక్ట్ ద్వారా



అధికారులు దానంపల్లి చెరువులోకి విడుదల చేసిన జలాలకు స్థానిక నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో రైతులకు సాగునీటి సమస్య లేకుండా చూడటమే తన లక్ష్యమని తెలిపాడు.

# వాంకిడి చెక్ పోస్ట్ వద్ద రూ.2.25 లక్షలు పట్టివేత

కుమ్రంభీం ఆసిఫాబాద్ : ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ వద్ద గురువారం వాహనాల తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న వేర్వేరు వ్యక్తుల నుంచి రూ. 2.25 లక్షలు పట్టుకున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన శ్రీనివాస రావు వద్ద రూ.లక్ష,బల్లార్షాకు చెందిన సంజీవ్ తన కారులో ఆసిఫాబాద్‌కు వెళ్తుండగా రూ. లక్షా 25 వేలు పట్టుకు న్నట్లువివరించారు. సరైన ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో కెరమెరి ఎంపీఓ అమ్జాద్ పాషా, జూనియర్ అసిస్టెంట్ బాబు భాస్కర్,హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు.



# పట్టపగలే ఇసుక అక్రమ రవాణా.. పట్టించుకోని అధికారులు

వరంగల్ : వరంగల్ జిల్లాలో ఇసుక దందా జోరుగా కొనసాగుతున్నది. నిబంధనలకు నీళ్లొదిలి అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ముఖ్యంగా వరంగల్ – వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి మండలాల్లో ఉన్న ఆకేరు వాగులో పట్టపగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. రోజు వరంగల్ నగరానికి వందల ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని, ఇసుక రవాణాతో భూగర్భజలాలు పడిపోతున్నాయని సమీప రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి ఇసుక రవాణాను



అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పండ్లపై రసాయనాలు.. కృత్రిమంగా మగ్గబెడుతున్న ముఠా అరెస్ట్

**ఆరు చోట్ల తనిఖీలు.. ఐదు కేసులు నమోదు : వివరాలు వెల్లడించిన టాస్క్‌ఫోర్స్ డీసీపీ రేష్మి పెరుమాళ్**

హైదరాబాద్: ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా, సంపాదనే ధ్యేయంగా రసాయనాలతో మామిడి కాయలను కృత్రిమంగా మగ్గబెడుతున్న వ్యాపారులపై టాస్క్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఫుడ్‌కంట్రోలర్ అధికారులతో కలిసి సౌత్‌వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు నగరంలోని పలుప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నగరంలో ఆరుచోట్ల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. వారి నుంచి రూ. 12,61,000 విలువగల మామిడి పండ్లతోపాటు వివిధ రసాయనాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ బాలాజీరాజు, అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావుతో కలిసి టాస్క్‌ఫోర్సు డీసీపీ రేష్మి పెరుమాళ్ నిందితుల వివరాలు తెలిపారు. మంగళ్‌ఘాట్‌కు చెందిన ఇ.రామేశ్వర్, ఆసీఫ్‌నగర్‌కు చెందిన ఇర్ఫాన్ ఖాన్, ఆఘాపూర్‌కు చెందిన ఎండీ హుస్సేయిన్, బహద్దూర్‌పురాకు చెందిన సయ్యద్ జహూర్, చార్మినార్‌కు చెందిన సయ్యద్ మాస్తాన్, భవానీనగర్‌కు చెందిన సయ్యద్ అస్లాం, మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ సాదుల్లా నగరంలో పండ్లవ్యాపారం చేస్తున్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పండ్లను తీసుకొచ్చి గోదాముల్లో నిల్వచేస్తున్నారు. కార్బైడ్, ఇథిలీన్‌తో పండ్లను కృత్రిమంగా మగ్గబెడుతున్నారు. రెండు మూడ్రోజుల్లో మక్కాల్సిన పండ్లు కార్బైడ్, ఇథిలీన్ రసాయనాలతో ఒక్క రోజులోనే మక్కుతున్నాయి. వాటిని మార్కెట్‌లో సరఫరా చేస్తున్నారు. సమాచారం



అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి నగరంలో పలుచోట్ల దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిందితులను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేశారు. నగరంలో మొత్తం 12 గోడౌన్లలో మామిడిపండ్లను కృతిమంగా మాగపెడుతున్నట్టు గుర్తించారు. వ్యాపారులు సరఫరాదారులు కృత్రిమంగా పండ్లను మగ్గపెట్టొద్దని, రసాయనాలతో పండ్లను మగ్గపెడితే కేసులు నమోదు చేస్తామని డీసీపీ హెచ్చరించారు. గతంలో ఇదే తరహాలో రసాయనాలు ఉపయోగించి పండ్లను మగ్గపెట్టినట్టు గుర్తించామని జీహెచ్ఎంసీ ఫుడ్‌కంట్రోలర్ బాలాజీరాజు తెలిపారు. రసాయనాలతో పండ్లను మగ్గపెడితే వాటిని తిన్నవారికి ఊపిరితిత్తుల సమస్యలతోపాటు క్యాన్సర్ ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. వారం రోజుల నుంచి టాస్క్‌ఫోర్సు పోలీసులతో కలిసి నగరంలో హోల్‌సేల్ పండ్ల వ్యాపారులు, గోదాములపై దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యాపారులు దురాశకు పోవద్దని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు పాటించాలని సూచించారు. లేనిపక్షంలో సెక్షన్ 59 ప్రకారం కేసులు నమోదు చేస్తామని, దాంతో జైలు శిక్షతోపాటు రూ. ఐదు లక్షల జరిమానా విధించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు బి.బాలస్వామి,షేక్ జాకీర్ హుస్సేయిన్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# వేల ఎకరాల్లో పంట నష్టం

- వడగండ్ల వాన బీభత్సం
- ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి
- పలుచోట్ల నాయకుల పరిశీలన
- నేలకూలిన భారీ వృక్షాలు

దండేపల్లి/ బెజ్జంకి/ సిద్దిపేట/ నిజాంపేట: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో బుధవారం సాయంత్రం వర్షం పడింది. పిడుగుపాటుకు గురై ఇద్దరు రైతులకు చెందిన ఏడు మేకలు చనిపోగా.. వందల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మేదరిపేట, చింతపల్లి, తాళ్లపేట క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. భారీ గాలులకు మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి దెబ్బతినడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. మండల వ్యాప్తంగా సుమారు 190 మంది రైతులకు చెందిన 300 ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్టు మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ అంచనా వేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈదురుగాలులతో కూడిన వర్షానికి రోడ్లపై భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. జన్నారం మండలం తిమ్మాపూర్‌లో వడగండ్ల వర్షంతో 15 ఎకరాల్లో జొన్న పంట దెబ్బతింది.

బెజ్జంకి మండలంలో వడగండ్ల బీభత్సం

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పలు గ్రామాల్లో వడగండ్ల వాన



పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. వరి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంటలకు అపార నష్టం వాటిల్లింది. చివరిదశలో ఉన్న వరి పంట నేలరాలింది. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పైర్లు నేలకొరిగాయి. రేగులపల్లి గ్రామంలో వడగళ్ల వానతో నష్టం వాటిల్లిన వరి పంటలను ఏఓ సంతోష్, కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. 6 ఎకరాల్లో వరిపంట సాగు చేశానని దేవిశెట్టి రేగులపల్లికి చెందిన రైతు ఆంజనేయులు అన్నారు. చివరి దశలో ఉన్న వరి పైరుకు వడగండ్లతో తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) నేతలు డిమాండ్ చేశారు. సిద్దిపేటలో అకాల వర్షానికి నష్టపోయిన ఇండ్లను, ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, ఎమ్మార్వో సలీమ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజనర్సు బుధవారం పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేశారు. సంగారెడ్డి జిల్లాలోనూ వడగండ్లతో రైతులు నష్టపోయారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్

హైదరాబాద్ : రూ. 10 వేలు లంచం తీసుకుంటూ తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా తూనికలు, కొలత శాఖ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి వ్యాలిడిటీ సర్టిఫికెట్ చేయడానికి లచం డిమాండ్ చేశారు.

దీంతో బాధితుడు గిరిధర్‌రావు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు గురువారం లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కొనసాగుతున్న రియల్ బూమ్



హైదరాబాద్, :ప్రభుత్వాలు మారినా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌కు ఢోకా లేదని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రాపర్టీ మార్కెట్లలో ఒకటిగా నిలిచింది హైదరాబాద్. ధరలు పెరుగు తున్నా ఇళ్ల కొనుగోలు కోసం ఎగబడుతున్నారు జనం. ఈ ఏడాది నవంబర్ నెలలో ప్రాపర్టీ స్టాంప్ డ్యూటీ రికార్డు స్థాయిలో నమోదైనట్లు నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది. చాలా ఏళ్లుగా హైదరాబాద్ మహానగరంలో రియల్ భూమ్ కొనసాగుతోంది . దేశంలోని అతిపెద్ద ప్రాపర్టీ మార్కెట్లలో ఒకటిగా ఉన్న ఈ భాగ్యనగరంలో సొంత ఇల్లు, ప్రాపర్టీల కోసం జనాలు ఎగబడుతున్నారు.ధరలు పెరుగుతున్నా ఇళ్లు, ప్రాపర్టీల కొనుగోళ్లు మాత్రమం తగ్గడం లేదు. నవంబర్‌లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు, స్టాంప్ డ్యూటీల ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది. ఈ నవంబర్ నెలలో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు 25 శాతం పెరిగినట్లు తెలిపింది. మొత్తం 6,268 డీల్స్ పైగా జరిగినట్లు తెలిపింది. విలువ పరంగా చూసుకుంటే గతేడాది కన్నా ఈసారి 29 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. దీని ప్రకారం అధిక ధర కలిగిన ఇళ్లకే ప్రజలు ఎక్కువ మొగ్గ చూపుతున్నట్లు పేర్కొంది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక పాలసీ రేట్లను ఏప్రిల్ 2023 నుంచి యథాతథంగా కొనసాగించడంతో ఇళ్ల కొను గోలుదారులకు ఊరట లభించింది. హైదరాబాద్ ప్రాపర్టీల విక్రయాల్లో స్థిరమైన వృద్ధి నమోదవుతున్నట్లు చెప్పారు. కొనుగోలుదారుల అభిరుచులకు తగినట్లుగా బిల్డర్స్ ఇళ్లను నిర్మిస్తున్నారు. పాటు లగ్జరీ ఇళ్లు కొనుగోలు చేయాలనుకునే వారి సంఖ్య కూడా పెరుగుతోంది.జనవరి నుంచి నవంబర్ 2023 మధ్య హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ అదరగొట్టింది. జనవరి- నవంబర్ మధ్య రిజిస్ట్రేషన్ల విలువ, ప్రాపర్టీల విక్రయాలు పరంగా చూసుకుంటే ఈ కాలంలో హైదరాబాద్ లో 64,658 యూనిట్లు విక్రయమయ్యాయి. వాటి రిజిస్ట్రేషన్లు, స్టాంప్ డ్యూటీ ద్వారా మొత్తం రూ.34,205 కోట్లుగు ఆదాయం వచ్చినట్లు నివేదిక తెలిపింది. గత రెండేళ్ల కాలంలో చూసుకుంటే ఇదే అత్యధికమని పేర్కొంది. హైదరాబాద్ రెసిడెన్షియల్ మార్కెట్లో నాలుగు జిల్లాలు హైదరాబాద్, మెడ్చెల్ మల్కాజ్గిరి, రంగారెడ్డి, సంగారెడ్డిలు ఉంటాయి.నవంబర్ 2023 నెలలో హైదరాబాద్ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లలో అత్యధికంగా రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల మధ్య ధర ఉన్న ప్రాపర్టీలు ఉన్నాయి. రూ.25-50 లక్షల మధ్య ధర కలిగిన ఇళ్లను జనాలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. అలాగే రూ.1 కోటి ఆపైన విలువ కలిగిన ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లు 13 శాతంగా ఉన్నాయి. అయితే, నవంబర్ 2022 నెలతో పోలిస్తే ఇది 7 శాతం పెరుగుదల.బెడ్‌రూమ్ ఇళ్లకు డిమాండ్ క్రమేణా పడిపోతున్నది. డబుల్ బెడ్‌రూమ్‌ల కంటే హైదరాబాద్‌లో 3బీహెచ్‌కే నివాసాలకు కొనుగోలుదారుల్లో ఆదరణ పెరిగింది. 56 శాతం నుంచి 58 శాతానికి చేరింది. నాలుగు బెడ్‌రూంలు ఉండే 4బీహెచ్‌కే నివాసాల కొనుగోళ్లు 5 శాతం నుంచి 7 శాతానికి పెరగింది.ఫార్మాసిటీలో స్థానంలో రెసిడెన్షియల్ సిటీని నిర్మిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.

# హైవే ఎక్కితే టోల్ చెల్లించాల్సిందే..!

చౌటుప్పల్ : జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) వివిధ రాష్ట్రాల మధ్య హైవేలు, ఎక్స్‌ప్రెస్ హైవేలను నిర్మిస్తుంది. రోడ్డు నిర్మాణ బాధ్యతను ప్రైవేట్ గుత్తేదారు సంస్థల సాయంతో చేపట్టి రహదారుల నిర్మాణానికి చేసిన ఖర్చును వాహనదారుల నుంచి టోల్ రూపంలో వసూలు చేయిస్తుంది. కొన్నేళ్ల పాటు చేస్తున్న టోల్ వసూళ్లలో పారదర్శకత తీసుకొచ్చేందుకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోంది. 2019 డిసెంబరు 15 కంటే ముందు పూర్తిగా నగదు చెల్లింపు పద్ధతిలోనే టోల్ వసూళ్లు జరిగేవి. డిసెంబరు 15 నుంచి ఫాస్టాగ్ విధానాన్ని ఎన్‌హెచ్‌ఏఐ అమల్లోకి తీసుకొచ్చింది. టోల్‌బూత్ వద్దకు వాహనం రాగానే అక్కడి సెన్సార్ పది సెకన్లలోపు ఫాస్టాగ్‌ను స్కాన్ చేస్తే చెల్లింపులు ఆన్‌లైన్‌లో జరిగేవి. ఫాస్టాగ్ లేని వారు అప్పట్లో టోల్‌బూత్ చివరి మార్గంలో వెళ్లి నగదు చెల్లించేవారు. 2020 మే 20 నుంచి ప్రతి వాహనానికి ఫాస్టాగ్ నిబంధనను ఎన్‌హెచ్‌ఏఐ తప్పనిసరి చేసింది. లేకుంటే అదనపు రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వులు తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వ చర్యతో టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ చాలా వరకు తగ్గింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలంలో పంతంగి, కేతేపల్లి మండలంలో కొర్లపహాడ్, హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారిపై బీబీనగర్ మండలంలో గూడూరు టోల్‌ప్లాజా ఉంది. గూడూరు టోల్‌ప్లాజా వద్ద 98 శాతం, విజయవాడ హైవే టోల్‌ప్లాజాలపై 99 శాతం ఫాస్టాగ్ విధానం ప్రస్తుతం అమలులవుతోంది. వీటి మీదుగా వెళ్లిన వాహనదారులే టోల్ రుసుంలు చెల్లించేవారు. ఇక నుంచి



అలా కాదు. జాతీయ రహదారిపై ప్రయాణించే వారందరూ కిలోమీటర్ల దూరం బట్టి టోల్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 273 కిలోమీటర్లు ఉండగా.. జీఎమ్మార్ గుత్తేదారు సంస్థ పర్యవేక్షణలో దండుమల్కాపురం నుంచి నందిగామ వరకు 181 కిలోమీటర్లు ఉంటుంది. తెలంగాణలో పంతంగి, కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు నిర్మించారు. హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికులు చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద జీఎమ్మార్ టోల్ రోడ్డులోకి ప్రవేశిస్తారు. సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూరు, మర్రిగూడ, వలిగొండ, రామన్నపేట మండలాలకు వెళ్లే ప్రయాణికులు చౌటుప్పల్ వరకు 13 కిలోమీటర్లు, పంతంగి టోల్‌ప్లాజా ముందు ఉన్న ఆరెగూడెం, పంతంగి గ్రామాలకు వెళ్లే వారు 19 కిలోమీటర్లు ఉచితంగానే ప్రయాణిస్తారు. ఈ ఒక్క మార్గంలోనే రోజూ సుమారు ఇలా రెండు వేల మంది వాహనదారులు ఉంటారు. హైవే మొత్తం పరిశీలిస్తే ఇంకా ఎక్కువగా ఉంటారు.

# మైనింగ్ అక్రమాలపై కొరడా

నిజామాబాద్, :బీఆర్ఎస్ హయంలో మైనింగ్ కార్యకలాపాల్లో భారీగా అక్రమాలు, అవినీతి జరిగినట్టు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అధికారం అడ్డుపెట్టుకుని సహజ సంపదనను ఏ విధంగా దోచుకున్నారనే అంశంపై సీరియస్‌గా దృష్టి సారించింది. అందులో భాగంగా ఒక్కో క్వారీపై ఒకే కాలంలో కాకుండా దశలవారిగా అన్ని వివరాలను బయటకు తీయా లని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర కార్యాలయం నుంచి జిల్లా మైనింగ్ శాఖకు ఆదేశాలు జారీ అవుతున్నాయి. రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చిందే తడవుగా జిల్లా అధికారులు ఆయా మైనింగ్ క్వారీలపై పూర్తి విచారణ చేపడుతున్నారు. ఇక పెద్దఎత్తున ఆరోపణలు ఉన్న క్వారీలకు నేరుగా హైదరాబాద్ నుంచి రాష్ట్ర అధికారుల బృందం వచ్చి తనిఖీలు చేపడుతోంది. దీంతో అక్రమార్కులకు నిద్రపట్టడం లేదు. ఏ నిమిషం ఏం జరుగుతుందనేది ఆందోళనగా మారింది.నిజావ రాబాద్ జిల్లాలో ప్రస్తుతం అనుమతి పొందినవి 50 క్వారీలున్నాయి. అయితే ఈ క్వారీల్లోనూ గత పదేండ్లుగా తనిఖీలు లేవు. అందులో కొంతమంది రాజకీయ నాయకులకు చెందినవి కావడంతో అటువైపుగా అధికారులు దృష్టిసారించలేదు. కానీ ఇటీవలి ఎన్నికల ఫలితాల్లో బీఆర్ ఎస్ ఓటమి చెందడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడం, బీజేపీ సైతం 8 స్థానాల్లో గెలుపొందడంతో పరిస్థితి తారుమారయ్యింది. ఇటీవల ఆర్మూరు ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఫిర్యాదుతో జీవన్‌రెడ్డికి చెందిన బంధువుల, అనుచరుల క్వారీలో అధికారులు విచారణ చేపట్టారు. ఆర్మూరు, మాక్లూర్‌కు చెందిన రెండు క్వారీల్లో అధికారలు దర్యాప్తు ప్రారంభించారు.క్వారీ లీజు సమయంలో ఎన్ని క్యూబిక్ మీటర్లకు అనుమతి ఇచ్చాం? ఎన్ని క్యూబిక్ మీటర్ల తవ్వకాలు జరిపారు? ఒకవేళ ఉల్లంఘన జరిగితే ఎంత మొత్తంలో జరిగింది తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన చేపట్టారు. అయితే ఈ రెండు క్వారీలకు సంబంధించి ఇంకా రిపోర్టు రాలేదు. విచారణ బృందాలు అన్ని కొలతలు తీసుకుని నివేదిక రూపొందించే పనిలో నిమగ్నమయ్యాయి. ఒకవేళ అవకతవకలు బయటపడితే ఆర్మూరు మాజీ ఎమ్మెల్యేకు మరో ఎదురుదెబ్బ తగిలే అవకాశముంది. జిల్లా మైనింగ్ అధికారులు సైతం.. నివేదిక వచ్చిన తరువాత ఎంత మొత్తంలో జరిమానాలు విధించడం, ఏం చర్యలకు ఉపక్రమించాలనే విషయం తెలుస్తుందని చెబుతున్నారు. అయితే జిల్లాలో క్వారీల్లో అవకతవకలపై గతంలోనూ పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. అప్పటి ఆర్అండ్‌బి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిపై బాల్కొండ బీజేప నాయకులు మల్లిఖార్జునరెడ్డి హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలోనే ఫిర్యాదు చేశారు. ఈ క్వారీ స్కాం లో ప్రశాంత్ రెడ్డి హస్తం ఉందని ఆయన ఆరోపించారు. పైగా క్వారీ నుండి క్రషర్ కి, క్రషర్ నుండి బహిరంగ మార్కెట్ కి పెద్ద ఎత్తున సరుకు నడపడానికి రిజర్వ్ ఫారెస్ట్ లో నిబంధనలు బేఖాతలు చేస్తూ కంకర రోడ్డు వేసినారని, దీన్ని పరిశీలించడానికి వచ్చిన అప్పటి రేంజ్ ఆఫీసర్ ను మంత్రి ప్రశాంత్ రెడ్డి తన పలుకుబడితో 24 గంటల్లో బదిలీ చేయించారని ఆరోపించారు.క్వారీ అక్రమాలపై హైదరాబాద్ లోని గనుల శాఖ డైరెక్టర్ కి కి ఫిర్యాదు చేశామని, దీని మీద ఈటిఎస్ సర్వే నిర్వహించాలని అసిస్టెంట్ డైరెక్టర్ నిజామాబాద్ కి ఆదేశాలు ఇస్తే, సర్వే చేయుటకు డబ్బులు జమ చేయాలని సంబంధిత లీజు సంస్థకి అధికారులు లేఖల ద్వారా తెలిపినా స్పందించలేదని అన్నారు.

# కంది సాగు తగ్గె.. పప్పు ధర పెరిగె

## కందిపప్పు ఇప్పుడు రూ.200

భానుపురి మార్కెట్‌లో కందిపప్పు ధరలు మండిపోతున్నాయి. సామాన్యులు కొనుగోలు చేసి వండుకోలేని పరిస్థితి నెలకొంది. కనీసం వారానికోసారైన వండుకునేందుకునే ఆసక్తి చూపడం లేదు. రెండేళ్ల క్రితం కిలో రూ.120కి లభించిన కందిపప్పు ఇప్పుడు రూ.200లకు చేరుకుంది. సరకులు తెచ్చుకునేందుకు దుకాణానికి వెళ్లే వారు కంది పప్పు ధరను అడిగి తీసుకుంటున్నారు. ఎక్కువ ఉండటంతో సరకుల జాబితాలోంచి దాన్ని తొలగిస్తున్నారు. జిల్లాలో కందిసాగు ఏటా తగ్గుతోంది. గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 2,969 ఎకరాల్లోనే పండించారు. ఈసారి రైతులు 2,374 ఎకరాల్లో సాగు చేశారు. అంటే 595 ఎకరాల్లో సేద్యం తగ్గింది. గోదావరి, మూసీ, సాగర్ నీరు పుష్కలంగా ఉండటంతో రైతులు ఎక్కువగా వరి వైపు మొగ్గుచూపుతున్నారు. అలాగే అంతర పంటగా పండించే కందిని తగ్గించేశారు. దీంతో ఉత్పత్తి తగ్గి ధర పెరుగుదలకు కారణమవుతోంది. మార్కెట్‌లోనూ కందులకు ధర క్వింటాకు రూ.9వేలకు పైగా పలుకుతోంది. కొన్నిసార్లు గరిష్ఠంగా రూ.11వేలు పలికిన సందర్భాలు కూడా ఉన్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువగా డిమాండ్ ఉండటంతో ఆయా ప్రాంతాలకు స్థానికులు వ్యాపారులు కందిపప్పు నిల్వ చేసి రవాణా చేస్తున్నారు. ప్రస్తుతం పప్పులతో పాటు



కూరగాయల ధరలూ మండిపోతున్నాయి. చలి తీవ్రత కారణంగా దిగుబడి తగ్గడం, దూరప్రాంతాల నుంచి రవాణా భారం కావడంతో కూరగాయల కొరత ఏర్పడింది. ఫలితంగా వాటి ధరలు పెరగటంతో సామాన్యులకు భారంగా మారింది. ఇటు కూరగాయలు, అటు పప్పు వెలలు ఆకాశాన్నంటడంతో వంటకాలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో ఏటా కంది సాగు తగ్గుతోంది. దీంతో పప్పు ధరలు పెరుగుతున్నాయి. గతంలో పదెకరాలున్న రైతు కనీసం మూడెకరాల్లో కందులు పండించే వారు. ప్రస్తుతం నీరు సమృద్ధిగా ఉండటంతో వరి సాగు వైపు మొగ్గుచూపుతున్నారు.

# పాల ఉత్పత్తిని పెంచేందుకు పశువులకు ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా, సలాల కొత్తపేట్, బాలాపూర్‌కు చెందిన సలామ్-బిన్-మహ్మద్ మిస్త్రీ మనుషులకు ఇచ్చే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను నిబంధనలకు విరుద్ధంగా పశువుల్లో పాల ఉత్పత్తిని పెంచేందుకు సరఫరా చేస్తున్నాడు. సమాచారం మేరకు డీసీఏ అధికారు లు, పోలీసులు నిందితుడు మహమ్మద్ మిస్త్రీ ఇంటిపై దాడి చేసి, అక్రమంగా నిల్వ ఉన్న లేబుల్స్ లేని 50 ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను సీజ్ చేశారు. కాగా, 'మెరోజ్‌ఫోర్డ్' 1గ్రాము అనే యాంటిబయోటిక్ ఇంజెక్షన్లను ఎంఆర్‌పీ (రూ.1067)కంటే అధిక ధర(రూ.3,390)లకు విక్రయిస్తున్న వరంగల్‌లోని ఒర్లిఫోర్డ్ హెల్త్‌కేర్ అనే ఔషధ విక్రయ కేంద్రంపై డీసీఏ అధికారులు దాడులు చేశారు. రూ.13,650 విలువైన ఔషధాలను సీజ్ చేశారు.



అదేవిధంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్, సుచిత్ర వద్ద ఉన్న మహానగర్ ఎస్టేట్‌కు చెందిన బొడసు రామానుజం ఇంటి నుంచి రూ.23.10 లక్షల విలువ చేసే ఔషధాలను సీజ్ చేశారు.

# మన బస్సులు భద్రమేనా..?

మిర్యాలగూడ:ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులన్నీ అతివలతో ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. అధిక బరువు కారణంగా బస్సు నియంత్రణ అదుపుతప్పొచ్చని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొత్త పల్లెవెలుగు బస్సులు రాకపోవడంతో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కాలం చెల్లిన బస్సులను సైతం నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటివల్ల ప్రమాదాలు తలెత్తితే ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంటుంది. సాధారణంగా బస్సును డిపో నుంచి బయటకు తీసే సమయంలో మెకానికల్ ఇంజినీర్ పరిశీలించి ఏమైనా సమస్యలుంటే మరమ్మతులు చేయిస్తారు. టైర్లతో పాటు బస్సులోని నట్లు, బోల్టులన్నీ బిగించి పంపిస్తారు. డ్రైవర్ కూడా సరిచూసుకుంటారు. తిరిగి డిపోలోకి వచ్చే సమయంలో డ్రైవర్లు గుర్తించిన సమస్యలను ప్రత్యేకంగా చెబుతారు. వీటికి రాత్రి విధుల్లో ఉండే మెకానిక్ సిబ్బంది సరిచేయాలి. ఆర్టీసీ అధికారులు ప్రతి నెలా అద్దె బస్సుల సామర్థ్యాన్ని తనిఖీ చేస్తారు. వారి సలహాల మేరకు వాటి యజమానులు బయట మరమ్మతులు చేయించుకోవాలి. నెలకోసారి మాత్రమే తనిఖీలు చేపట్టడంతో వాటి భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా డిపోలో వంద బస్సులుంటే 32 మంది మెకానిక్‌లు, ఒక్కో మెకానిక్‌కు ఒక సహాయకుడు ఉండాలి. కొన్నేళ్లుగా ఆర్టీసీలో నూతన నియామకాలు చేపట్టకపోవడంతో మెకానిక్‌ల సంఖ్య



భారీగా తగ్గింది. ఇటు బస్సుల సంఖ్య సైతం తగ్గినందున సరిపడా మెకానిక్‌లున్నట్లు అధికారులు చెబుతున్నారు. మిర్యాలగూడ డిపోలో మొత్తం 106 బస్సులు ఉండగా.. 34 మంది మెకానిక్‌ల అవసరం. కానీ, 19 మంది మాత్రమే ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని డిపోల్లో ఇదే పరిస్థితి నెలకొంది. సహాయకులుగా అప్రెంటిస్‌లను నియమిస్తున్నా.. సరిపడా వేతనాలు ఇవ్వకపోవడంతో వారు విముఖత చూపుతున్నట్లు సిబ్బంది ఆరోపిస్తున్నారు. వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారిపై ఆదివారం హుజూరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు వెనుక చక్రాలు ఊడిపోయాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోయినప్పటికీ ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. 2021 జులై 21న యాదాద్రి భువనగిరి జిల్లా కాటేపల్లిలో ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు ఊడిపోయాయి. ఆ బస్సులో 40 మంది ప్రయాణికులుండగా.. డ్రైవర్ అప్రమత్తతో ముప్పుతప్పింది.

# పాదాల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

## అయితే గుండె పోటుకు సంకేతాలే!

ఫీచర్స్: ప్రస్తుతం కాలంలో చాలా మంది గుండె నొప్పితో ఎక్కువగా బాధపడుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అప్పటి వరకు ఆడుతూ పాడుతూ ఉన్న వాళ్లు కూడా ఒక్కసారిగా గుండె నొప్పితో మరణిస్తున్నారు.

అయితే.. కొంత వరకు గుండెకు సంబంధించిన వ్యాధులు శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్లే వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలని నిపుణులు చెబుతున్నారు. గుండె స్ట్రోక్‌కు సంబంధించిన సంకేతాలు ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని అంటున్నారు నిపుణులు. అయితే.. గుండె నొప్పి వచ్చేముందు కొన్ని సంకేతాలు కనిపిస్తాయట. వాటిలో ముఖ్యమైన దాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ముఖ్యంగా కాళ్ల వాపు గుండె జబ్బుకు ముఖ్య సంకేతమని నిపుణులు అంటున్నారు. శరీరంలో రక్త ప్రసరణ సరైన స్థాయిలో జరగనప్పుడు కాళ్లల్లో వాపులు వస్తాయట. ఈ రక్త ప్రసరణలో సమస్యల కారణంగా కూడా హాట్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంటోంది. బ్లడ్ సర్క్యులేషన్ సరిగ్గా జరగడం లేదని తెలుసుకోవడంలో ముఖ్యమైన అంశం కాళ్ల వాపులు. సాధారణంగా రక్త ప్రసరణ జరగని సమయంలో పాదాల్లో నీరు చేరుతుంది. అప్పుడు పాదం లావుగా వాస్తుంది. ఈ క్రమంలోనే కాళ్లలో వాపు



గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతమని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఎప్పుడూ లేకుండా సడెన్‌గా కాళ్లల్లో మార్పులు వచ్చిన అవి వాపునకు గురైనా లైట్ తీసుకోకుండా డాక్టర్లను సంప్రదించడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇంకా వాపులతో పాటు.. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. అలాగే ఈ వాపు పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని చెబుతున్నారు నిపుణులు.

# కోకాపేటలో 63 అంతస్థుల ఆకాశహార్మ్యం

హైదరాబాద్ : బహుళ అంతస్థుల భవన నిర్మాణాలతో ఆకాశమే హద్దుగా హైదరాబాద్ దూసుకుపోతున్నది తెలంగాణ ఏర్పడ్డాక అత్యాధునిక వసతులతో పెద్దఎత్తున హైరైజ్ భవనాలు అందుబాటులోకి వచ్చాయి.

తాజాగా కోకాపేట కేంద్రంగా 63 అంతస్థుల మరో ఆకాశహార్మ్యాన్ని నిర్మించేందుకు బిల్డర్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించి సన్నాహాలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నట్టు తెలిసింది. డిజైన్లు, స్థలం కోసం ఏర్పాట్లు చేసుకున్న తర్వాత ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నది.

కాగా, ప్రస్తుతం పుప్పాల్‌గూడలో 59 అంతస్థులతో 'క్యాండూర్ స్కైలైన్' పేరుతో నిర్మాణం పనులు జరుగుతున్నాయి. అదేవిధంగా కోకాపేటలో 'సాస్‌క్రౌన్' పేరుతో 58 అంతస్థులతో భారీ భవన నిర్మాణం చివరదశలో ఉన్నది.

దేశంలోని 7 ప్రధాన మెట్రో నగరాల్లో ఒకటైన హైదరాబాద్ వివిధ రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నది. దేశ రాజధాని



ఢిల్లీని వెనక్కి నెట్టి ఆర్థిక రాజధాని ముంబయి తర్వాత హైదరాబాద్‌లోనే అత్యంత ఎత్తయిన భవనాలు(హైరైజ్) ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ గతేడాదిలో ఒక ప్రకటనలో పేర్కొన్నది. హైరైజ్ భవనాల్లో ఆఫీసు కార్యకలాపాలే కాకుండా నివాసం ఉండేందుకు సైతం చాలామంది ఆసక్తి చూపుతుండడంతో బిల్డర్లు సైతం అద్భుతమైన ఆర్కిటెక్చర్ డిజైన్లతో భవనాల నిర్మాణానికి ముందుకు వస్తున్నారు.

## ఆరోగ్యం పేరుతో పచ్చి కూరగాయలు తింటున్నారా?
# అయితే మీకు డేంజర్.. ఎలాగంటే?

ప్రస్తుత కాలంలో ఆరోగ్యం కోసం అంటూ రకరకాల తిండ్లకు ప్రజలు అలవాటు పడుతున్నారు. ఈ క్రమంలోనే కొంత మందికి పచ్చి కూరగాయాలు, ఆకుకూరలు, నానబెట్టిన చిరు ధాన్యాలు తినడం అలవాటు. అయితే వీటిలో పచ్చి కూరగాయాలు, ఆకు కూరలు తీసుకోవడం మంచిదని చెబుతున్నప్పటికీ దాని వలన కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.నార్మల్ గా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తింటుండటంతో శరీరానికి కావాల్సిన పోషకాలు సరిగా అందవు. ఇందుకోసం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని భావిస్తూ చాలా మంది ఆకు కూరలు, కూరగాయాలను పచ్చిగా లేదా సగం ఉడికించి తింటూ ఉంటారన్న సంగతి దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే. పచ్చి కూరగాయాల బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు ఎక్కువగా ఉంటాయి..అందుకే వీటిని శుభ్రపరిచిన తరువాతే తినాలి. కాలీఫ్లవర్, పాలకూర, బ్రకోలీ వంటి వాటిని అయితే ఉప్పు నీటిలో కడిగిన తరువాత మంచి నీటిలో కడగాలని చెబుతున్నారు. ఈ విధంగా కడగడం వలన బ్యాక్టీరియా నశిస్తుంది. అయితే పాలకూర, గోంగూర, బచ్చలికూర వంటి ఆకు కూరల్లో ఆక్సలేట్ అనే హానికర పదార్థం ఎక్కువగా ఉంటుంది. అందుకే వీటిని ఉండికించిన తరువాతే తినాలని నిపుణులు చెబుతున్నారు. అయితే ఆకుకూరలను తినాలనుకుంటే మాత్రం కనీసం 30 నిమిషాల పాటు ఉడికించి తీసుకోవాలి. మార్కెట్ నుంచి తీసుకువచ్చిన కూరగాయాలను కాసేపు ఎండలో పెట్టడం మంచిదట. ఆ తరువాత వాటిని నీటితో శుభ్రం చేయాలి. ఈ క్రమంలోనే వానాకాలంలో అయితే పచ్చి ఆకుకూరలతో



పాటు వంకాయ, కాలిఫ్లవర్ మరియు క్యాప్సికం ను అసలు తినకూడదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కూరగాయాలు,
ఆకు కూరలను పక్కన పెడితే గుడ్లను కూడా కొంతమంది పచ్చివి తీసుకుంటూ ఉంటారు. అయితే కోడిగుడ్లను పచ్చివి తీసుకోవడం వలన అందులోని బ్యాక్టీరియా ఆరోగ్యానికి హానికరంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. మామూలుగా ఏ సీజన్ లోనైనా దాదాపుగా వ్యాధులు కలుషిత నీరు కానీ, ఆహారం వలన కానీ వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మనం తీసుకునే ఆహారాన్ని శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విధంగా చేయడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని స్పష్టం చేస్తున్నారు.

# జైశ్వాల్‌కు బౌలింగ్ చేయలేక బౌలర్ల భుజాలు
## దెబ్బతిన్నాయి: సంజూ శాంసన్

జైపూర్: యశస్వి జైశ్వాల్ ఇప్పుడో పెద్ద హిట్టర్. ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన టెస్టు సిరీస్‌లోనూ ఆ బ్యాటర్ భారీ స్కోర్లు చేసిన విషయం తెలిసిందే.
జైశ్వాల్ కొట్టే షాట్లకు.. బౌలర్లు బెంబేలెత్తిపోతున్నారు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతున్న ఆ కుర్రాడి గురించి.. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ ఓ స్టన్నింగ్ విషయాన్ని చెప్పాడు. జైశ్వాల్ బ్యాటింగ్‌ను చాలా ఇష్టపడుతాడని, ఇక అతను నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో బౌలర్లను వెనక్కి రప్పించేవాళ్లమని శాంసన్ తెలిపాడు.
జైశ్వాల్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో.. కొందరు బౌలర్లు అతిగా బౌలింగ్ చేసేవారని, దాని వల్ల వాళ్ల భుజాలు దెబ్బతీనేవన్నారు. లాస్ట్ సీజన్‌లో జైశ్వాల్ తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడని, ఆ సమయంలో అతనికి బౌలింగ్ చేసిన బౌలర్ల భుజాలు డిస్‌లొకేట్ అయినట్లు శాంసన్ చెప్పాడు. ఆ బౌలర్లు కొన్నాళ్లు ఆస్పత్రుల్లో ఉన్నారని, ఆటగాళ్ల కన్నా.. జైశ్వాల్ వల్ల సిబ్బందికే ఎక్కువ ఇబ్బందులు ఎదురవుతున్నట్లు శాంసన్ తెలిపాడు.



గత నెలలో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డులను జైశ్వాల్ గెలుచుకున్నాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ రన్స్ స్కోరింగ్‌లో అతను లీడింగ్‌లో ఉన్నాడు. ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు చేశాడతను.

# ఐపీఎల్ మ్యాచ్‌లకూ తప్పని నీటి కష్టాలు..
## చిన్నస్వామి స్టేడియానికి శుద్ధిచేసిన నీరు

కాంగ్రెస్ పాలిత రాష్ట్రం కర్ణాటక రాజధాని బెంగళూరు లో ఐపీఎల్ మ్యాచ్‌లకూ నీటి కష్టాలు తప్పడం లేదు. గతేడాది సరిపడా వర్షం పడక ఇప్పుడు సిలికాన్ సిటీ తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నగరంలో ప్రజల అవసరాలకే నీరు లభించని పరిస్థితి నెలకొంది. ఇళ్ల వద్ద బోర్లు ఎండిపోవడంతో ప్రజలు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. వారు ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో ఆరంభం కానున్న ఐపీఎల్‌లో భాగంగా నిర్వహించే మ్యాచ్‌లకు నీటి సరఫరాపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఒక్కో మ్యాచ్‌కు కనీసం 75 వేల లీటర్ల నీటి అవసరం ఉంటుంది. ఈ మేరకు స్టేడియానికి నీటి సరఫరాపై కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ మేనేజ్‌మెంట్ బోర్డ్ విన్నపం మేరకు ది బెంగళూరు వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వేస్ట్‌వాటర్‌ను శుద్ధి చేసి చిన్నస్వామి స్టేడియంకు సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ నీటిని కబ్బన్ పార్క్ వేస్ట్ వాటర్



ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి తీసుకోనున్నారు. దీనిపై బీడబ్ల్యూఎస్ఎస్‌బీ ఛైర్మన్ రామ్ ప్రసాద్ మనోహర్ మాట్లాడుతూ.. శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాము సరఫరా చేస్తున్నామని కావేరీ నది, భూగర్భ జలాలను వాడటంలేదన్నారు.

# జపనీస్ వాటర్ థెరపీ.. నీటితో ఎన్నో రోగాలకు చెక్



క్రమశిక్షణకు ,టెక్నాలజీకే కాదు ..ఆరోగ్యానికి కూడా బాగా ప్రసిద్ధి చెందిన దేశం జపాన్. వాళ్లు పాటించే ఎన్నో ఆహారపు అలవాట్ల కారణంగా చాలా వరకు వయసు పైపడిన ఆరోగ్యంగా ఉ ండగలుగుతున్నారు. అందుకే జపనీస్ ఫాలో అయ్యే ఎన్నో పద్ధతులను.. ఆరోగ్య సూత్రాలను చాలాదేశాలు ఆచరించడానికి ప్రయత్నిస్తాయి. వాటిలో ప్రముఖంగా ఆదరణ పొందినది జపనీస్ వాటర్ థెరపీ. వినడానికి వింతగా ఉన్న.. ఈ వాటర్ తెరఫీ కారణంగా మన శరీరంలో ఎన్నో రకాల రోగాలను తగ్గించే ఆస్కారం ఉంది. మన శరీర నిర్మాణం 60 శాతం నీటిపై ఆధారపడి ఉంటుంది. అందుకే మన శరీరానికి నీరు ఎంతో అవసరం. అయితే ఆ నీటిని మనం సరియైన పద్ధతిలో తీసుకుంటేనే దానివల్ల ప్రయోజనాలు కలుగుతాయి. మరి నీటి ద్వారా శరీరాన్ని పూర్తి ఆరోగ్యంగా ఉంచడానికి జపనీస్ ఫాలో అయ్యే ఆ సీక్రెట్ ఏమిటో తెలుసుకుందాం పదండి..రోజు పొద్దున నిద్ర లేవగానే ఖచ్చితంగా మంచినీరు తీసుకోవాలి. నిద్రలేచిన వెంటనే జపనీయులు కనీసం నాలుగు నుంచి ఆరు గ్లాసుల వరకు మీరు నిదానంగా తీసుకుంటారు. ఇలా తీసుకోవడం వల్ల శరీరంలో వాటర్ బ్యాలెన్స్ మెయింటైన్ అవుతుంది అని వారు భావిస్తారు. అయితే మంచినీరు తీసుకున్న 45 నిమిషాల పాటు మరి ఇంకెటువంటి ఆహారం ముట్టుకోరు. ఇలా చేయడం వల్ల మన శరీరం పోషకాలను సరైన మోతాదులో సమర్థవంతంగా గ్రహించగలదు అని వారు భావిస్తారు. అలాగే తీసుకునే ఆహారాన్ని కూడా ఎంతో జాగ్రత్తగా నమిలి తింటారు. భోజనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో ఎక్కువగా నీరు తీసుకోరు.తింటూ నీళ్లు తాగడం చాలామందికి అలవాటు.. అయితే అలా చేయడం వల్ల మనం తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. ఊబకాయం తగ్గించుకోవాలి అనుకునేవారు కచ్చితంగా తినే ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఇలా తినడం వల్ల గ్యాస్ ,కడుపుబ్బరం లాంటి సమస్యలు కూడా రావు. అయితే మంచిది కదా అని విపరీతంగా మీరు తీసుకున్న దుష్ప్రయోజనాలు తప్పవు. సరైన మోతాదులు ఎప్పుడు ఎలా తీసుకోవాలి నీటిని జాగ్రత్తగా అలాగే తీసుకోవడం వల్ల ఫలితాలను అందుకోగలుగుతాము. చాలామంది భోజనం చేసేటప్పుడు కూల్ వాటర్ తాగుతారు.. దీనివల్ల శరీరంలో కొవ్వు నిల్వలు ఎక్కువ అవుతాయి. అదే గోరువెచ్చని నీరు తీసుకుంటూ ఉండటం వల్ల పేగులు శుభ్రపడడంతో పాటు జీవక్రియ మెరుగుగా జరుగుతుంది. సన్నబడాలి అనుకునేవారు రోజుల్లో ఎక్కువ గోరువెచ్చటి నీరు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

# హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్).. పొట్టి క్రికెట్ సంబరం శుక్రవారం(మార్చి 22) నుంచి ప్రారంభం కానుంది. తొలి దశ టోర్నీ షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో కొన్ని మ్యాచ్‌లు జరగనున్నాయి. నగరంలో మ్యాచ్‌ల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై చర్చించేందుకు పోలీసులు ఇటీవల సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. మ్యాచ్‌లు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ ప్రకారం నగరంలో రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి.
సన్‌రైజర్స్ హైదరాబాద్ VS ముంబై ఇండియన్స్
సన్‌రైజర్స్ హైదరాబాద్ VS చెన్నై సూపర్ కింగ్స్
తొలి మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మార్చి 27న జరగనుంది. హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య ఏప్రిల్ 5న రెండో మ్యాచ్ ఉంటుంది. హైదరాబాద్‌లోని రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు ఉప్పల్ స్టేడియంలో జరగనున్నాయి. సార్వత్రిక ఎన్నికల కారణంగా ఐపిఎల్ రెండవ దశను భారతదేశం నుండి తరలిస్తున్నట్లు వచ్చాయి. అందులో భాగంగా పలు ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్ల పాస్‌పోర్ట్‌లను సేకరించాయి. అయితే, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) వర్గాలు మాత్రం లీగ్ భారత్‌లో మాత్రమే



జరుగుతుందని పేర్కొంది. లీగ్‌లో మొత్తం 10 జట్లు ఆడబోతున్నాయి. ఐపీఎల్ మ్యాచ్‌లు హైదరాబాద్‌తో సహా వివిధ భారతీయ నగరాల్లో జరుగుతాయి.
బెట్టింగ్ బారిన పడొద్దు
ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే.. చాలామంది బెట్టింగ్ వేసేందుకు ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. ఈ అలవాడు మిమ్మల్ని నిలువునా నాశనం చేస్తుంది. మీతో పాటు మీ కుటుంబ సభ్యులు కూడా రోడ్డున పడతారు. అందుకే బెట్టింగ్ జోలికి అస్సలు వెళ్లొద్దు. ఆటను ఆస్వాదించండి.

## దీన్ని రోజూ తాగడం వల్ల
# చలికాలంలో కూడా ఏ వ్యాధి మీ దరి చేరదు

చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి, లేకుంటే అనేక సమస్యల ప్రమాదం పెరుగుతుంది. విపరీతమైన చలి కారణంగా ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతాయి. ఇటువంటి పరిస్థితిలో, ఆరోగ్య నిపుణులు ఎల్లప్పుడూ మందపాటి బట్టలు ధరించాలని సిఫార్సు చేస్తారు. తద్వారా శరీరం లోపలి నుండి వెచ్చగా ఉండటంతో వ్యాధులను నివారించవచ్చు. శరీరాన్ని లోపలి నుండి వెచ్చగా ఉంచడానికి సరైన ఆహారం తీసుకోవాలని కూడా సలహా ఇస్తారు. చలికాలంలో వెచ్చగా ఉండడం ఎలా.? దీని కోసం, మీరు ఈ ప్రత్యేక పదార్థాన్ని పాలలో కలిపి తాగవచ్చు. దీని కారణంగా, శరీరం లోపలి నుండి వెచ్చగా ఉంటుంది. వ్యాధులు కూడా మీ దరి చేరవు. ఈ ప్రత్యేక పదార్థం గురించి తెలుసుకుందాం చల్లని వాతావరణంలో వేడి పాలలో కొద్దిగా అల్లం కలుపుకుని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి రోజూ ఉదయాన్నే కొద్దిగా అల్లం కలిపిన వేడి పాలు తాగండి. ఇది రుచిని మెరుగుపరుస్తుంది మరియు లోపలి నుండి శరీరాన్ని వేడి చేస్తుంది. నిజానికి, జింజెరాల్ అనే ప్రత్యేక పదార్థం అల్లంలో ఉంటుంది. ఇది శరీరంలో వేడిని ఉత్పత్తి చేసే అనేక భాగాలను కలిగి ఉంటుంది. పాలతో శరీరంలోకి ప్రవేశించడం ద్వారా, ఇది జలుబు నుండి రక్షించడానికి సహాయపడుతుంది. నిపుణుల



అభిప్రాయం ప్రకారం, ఈ అల్లం మరియు పాలు మిశ్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాదు, అల్లం కలిపిన పాలను తాగడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది, వాపు నుండి ఉపశమనం పొందుతుంది మరియు అనేక ఇతర ప్రయోజనాలను కలిగి ఉంటుంది. చలికాలంలో ఎక్కువ సమస్యలను ఎదుర్కొనే వారికి ఇది దివ్యౌషధం

# పికిల్‌బాల్ చాంప్ సాహిల్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: పికిల్‌బాల్ చాంపియన్‌షిప్‌లో సాహిల్ రెండు టైటిళ్లతో మెరిశాడు. బుధవారంతో ముగిసిన టోర్నీలో పురుషుల డబుల్స్ ఫైనల్లో సాహిల్, ధవల్ జోడీ 15-7తో గౌరవ్‌దీప్‌ఘోష్, సికాశ్ ద్వయంపై గెలిచింది.
అదే జోరు కొనసాగిస్తూ మిక్స్‌డ్ డబుల్స్‌లో సాహిల్, ప్రాచీ జంట 16-4తో చరిత, వెంకట్ ద్వయంపై గెలిచి టైటిల్ దక్కించుకుంది. గేమ్‌పాయింట్ ఆధ్వర్యంలో జరిగిన టోర్నీలో విజేతలకు కోఫౌండర్ సిద్ధార్థ్‌రెడ్డి ట్రోఫీలు అందజేశారు.




## స్ట్రాబెర్రీలను రోజూ
# ఇలా తీసుకుంటే ఎన్ని లాభాలో..

స్ట్రాబెర్రిలను ఎక్కువగా ఐస్ క్రీమ్, కేకులు, మిల్క్ షేక్ లతో పాటుగా ఎన్నో రకాల వెరైటీలను తయారు చేస్తారు.. వీటిలో మన శరీరానికి అవసరమయ్యే పోషకాలతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా దాగి ఉన్నాయి.రోజూ వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. స్ట్రాబెర్రీస్ లో ఉండే పోషకాలు అలాగే వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుం దాం..ఈ పండ్లల్లో విటమిన్ సి, క్యాల్షియం, ఐరన్, పొటాషియం, ఫోలేట్, మెగ్నీషియం, ఫైబర్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి..
అంతేకాదు వీటిలో అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ కారణంగా శరీరానికి హానిని కలిగించకుండా కాపాడడంలో సహాయపడతాయి. ఈ పండ్లను తీసుకోవడం వల్ల డయాబెటిస్, గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే స్ట్రాబెర్రీ పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలో ముఖ్యంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది%ఇకపోతే ఈ స్ట్రాబెర్రీ పండ్లల్లో ఫోలేట్ ఎక్కువగా ఉ ంటుంది. వీటిని తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు ఎంతో మేలు కలుగుతుంది. స్ట్రాబెర్రీ పండ్లను తీసుకోవడం వల్ల గర్భస్థ శిశువు ఆరోగ్యం



మెరుగుపడుతుంది. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.. అదే విధంగా స్ట్రాబెర్రీ పండ్లల్లో ఫోలేట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు ఎంతో మేలు కలుగుతుంది. వీటిని తీసుకోవడం వల్ల గర్భస్థ శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుంది. వీటిని తీసుకోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు కూడా తగ్గుతాయి..రోజూ వీటిని రెండు పండ్లు తింటే మన ఆరోగ్యానికి ఎటువంటి డోకా ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు..

# సన్‌రైజర్స్.. ఈసారైనా సత్తాచాటేనా?

సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) ఐపీఎల్ పోరుకు సర్వశక్తులతో సిద్ధమవుతున్నది. 2013లో అరంగేట్రం నుంచి ఇప్పటి దాకా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న హైదరాబాద్ లీగ్‌లోకి వచ్చి రావడంతోనే తనదైన మార్క్ చూపెట్టింది. అప్పటి వరకు బ్యాటర్ల ఆధిపత్యం కొనసాగుతున్న లీగ్‌లో బౌలర్ల దమ్ము ఏంటో చేతల్లో చూపించింది. మొదటి సీజన్‌లో ప్లేఆఫ్స్‌లో నిలిచిన హైదరాబాద్ మూడేండ్ల వ్యవధిలో చాంపియన్‌గా నిలిచి వారెవ్వా అనిపించింది. ఆ తర్వాత నాలుగేండ్లు అదే జోరు కనబరిచింది. కానీ 2021 నుంచి సన్‌రైజర్స్ సీన్ పూర్తిగా రివర్స్ అయ్యింది. ప్రతీ ఏడాది కెప్టెన్, కోచ్ మార్చిన రైజర్స్ లీగ్ దశలోనే తమ పోరాటాన్ని ముగిస్తూ వచ్చింది. ఇప్పుడు దీనికి కొనసాగింపుగా కొత్త కెప్టెన్‌గా కమిన్స్, కోచ్‌గా వెటోరీతో లీగ్‌లో అడుగుపెడుతున్న రైజర్స్ ఈ సారైనా కప్ కలను సాకారం చేసుకునేందుకు పట్టుదలతో ఉంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ది ప్రత్యేక ప్రస్థానం. 2013లో లీగ్‌లో అడుగుపెట్టిన సన్‌రైజర్స్ వచ్చి రావడంతోనే తమ మార్క్ చాటుకుంది. బ్యాటర్ల ఆధిపత్యానికి సూపర్ బౌలింగ్ దళంతో గండికొడుతూ స్వల్ప లక్ష్యాలను కాపాడుకున్న జట్టుగా నిలిచింది. డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడిన ఎస్ఆర్‌హెచ్ మళ్లీ ఆ ఫీట్‌ను పునరావృతం చేయలేక పోయింది. గత వైభవానికి కొనసాగింపుగా ఈసారి మరింత దుర్భేద్యమైన బౌలింగ్ దళంతో ప్రత్యర్థులకు వణుకు పుట్టించేలా ప్రణాళికలు రచిస్తున్నది.
కొత్త కొత్తగా..
సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి కొత్తకొత్తగా కనిపిస్తున్నది. గత మూడేండ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని తిరిగి కొనసాగిస్తూ కొత్త కెప్టెన్ ప్యాట్ కమిన్స్, కొత్త కోచ్‌గా డానియల్ వెటోరీతో సీజన్‌తో ప్రారంభించబోతున్నది. గత మూడు సీజన్లలో హైదరాబాద్ ప్రతీసారి కొత్త నాయకునితో బరిలోకి దిగింది. ఆస్ట్రేలియాకు వన్డే ప్రపంచకప్‌తో పాటు డబ్ల్యూటీసీ చాంపియన్‌షిప్ అందించిన కమిన్స్ తొలిసారి ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. వేలంలో కనివినీ ఎరుగని రీతిలో కమిన్స్‌ను రూ.20.50 కోట్లతో దక్కించుకున్న రైజర్స్ యాజమాన్యం..మెరుగైన ఫలితం ఆశిస్తున్నది.
బలం: లీగ్‌లో మిగతా జట్లతో పోలిస్తే..హైదరాబాద్‌కు బౌలింగ్ ప్రధానాస్త్రం.గత తొమ్మిదేండ్లుగా ఎంతటి స్వల్ప లక్ష్యాన్ని అయినా హైదరాబాద్ కాపాడుకున్న వైనం. కమిన్స్ చేరికతో రైజర్స్ బౌలింగ్ దళానికి మరింత బలం చేకూరింది. గత సీజన్‌లో భువనేశ్వర్‌కుమార్(16), మయాంక్ మార్కండే మెరుగ్గా రాణించారు. మరోవైపు అనుభవలేమితో సతమతమవుతున్న రైజర్స్ స్పిన్ విభాగానికి హసరంగ చేరిక బలం చేకూర్చనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**